Published from Ananthapuramu RNI NO:APTEL/2023/90641

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



లోపలి పేజీలో
స్వామి వారి గిరి ప్రదక్షిణ విజయవంతం చేద్దాం ఇఒ వేంద్ర త్రినాధరావు

అనంతపురము ANANTHAPURAMU
సంపుటి:02 | సంచిక:251 | శనివారం | మే 31, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 3/-
Vol.No.02 | Issue No.251 | Saturday | 31 May 2025 | Editor: K.Purushothamakumar | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# సమష్టిగా చేస్తే ఏదైనా సాధ్యం

## మహానాడుతో నిరూపితమైంది

**టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, గ్రామస్థాయి నాయకులతో సీఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్**
**మహానాడు అద్భుతంగా జరిగిందన్న ముఖ్యమంత్రి**
**సక్సెస్ చేసిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలిపిన చంద్రబాబు**
**మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని సీఎం కితాబు**
**జూన్‌లోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని వెల్లడి**



న్యూఢిల్లీ:కడపలో జరిగిన మహానాడు అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు టీడీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ముఖ్యనేతలు, గ్రామస్థాయి నాయకులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... మహానాడు అద్భుతంగా జరిగిందని, విజయవంతం కావడంలో సహ కరించిన నేతలకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నాయకత్వం సమిష్టిగా పనిచేస్తే ఏ కార్యక్రమమైనా సజావుగా జరుగుతుందని కడప మహానాడుతో మరోసారి నిరూపితమైందని పేర్కొన్నారు. మంత్రులంతా కార్యకర్తల్లా పనిచేసి స్ఫూర్తినిచ్చారని చంద్రబాబు ప్రశంసించారు. మహానాడుకు ప్రజలు, కార్యకర్తలు స్వచ్ఛందంగా రావడం సంతోషాన్నిచ్చిందని తెలిపారు. మహా నాడులో ప్రవేశపెట్టిన 'నా తెలుగు కుంటుంబం'లోని ఆరు శాసనాల కాన్సెప్ట్‌ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేస్తున్నామంటూ హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిలో ప్రభుత్వం చేపట్టిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు, పాలనా నిర్ణయాలపై ప్రజల్లో సానుకూలత ఉందన్నారు. ప్రజలకు ఏడాది పాలనలో ఏం చేశామో...రాబోయే రోజుల్లో ఏం చేస్తామో మహానాడు ద్వారా వివరించామన్నారు. ఇక, ప్రజలతో నాయకులు మరింత మమేకమవ్వడం ద్వారా ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలపై నిరంతరం చర్చించేలా చూడాలని తెలిపారు. తాను ప్రతి నెలా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడానికి కారణం కూడా అదేనని చంద్రబాబు చెప్పారు. ఎమ్మెల్యేలు కూడా విధిగా పేదల సేవలో పాల్గొనాలన్నారు. జూన్ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత పథకాలు ప్రారంభిస్తామని తెలిపారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించబోతున్నామన్నారు. ప్రతి ఒక్కరికీ సంక్షేమం అందేలా సంక్షేమ కేలండర్‌ను త్వరలోనే ప్రకటిస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు.

మిగతా 2లో

## ఎన్టీఆర్ జాతీయ అవార్డు రావడం దైవనిర్ణయం - నాన్న ఆశీర్వాదం: బాలకృష్ణ



**నందమూరి బాలకృష్ణకు తెలంగాణ ప్రభుత్వ 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'**
**ఎన్టీఆర్ శతజయంతి, నట ప్రస్థాన అమృతోత్సవాల వేళ ఈ గౌరవం**
**నటుడిగా 50 ఏళ్లు, పద్మభూషణ్ అందుకున్న తరుణంలో అవార్డు**
**తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వానికి బాలకృష్ణ ధన్యవాదాలు**
**ఇది దైవ నిర్ణయం, నాన్నగారి ఆశీస్సులని బాలకృష్ణ వ్యాఖ్య**
**తెలుగు ప్రజల దీవెనలు ఎప్పటికీ ఉండాలని ఆకాంక్ష**

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-
ప్రముఖ నటుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'కు ఎంపిక చేసింది. ఈ విషయాన్ని బాలకృష్ణ స్వయంగా ప్రకటిస్తూ, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. పలు శుభ సందర్భాలు ఒకేసారి కలిసివచ్చిన ఈ తరుణంలో ఈ అవార్డు దక్కడం దైవ నిర్ణయంగా, తన తండ్రి నందమూరి తారక రామారావు గారి ఆశీర్వాదంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ, "ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు పూర్తిచేసుకున్న అద్భుతమైన ఘడియలు ఒకవైపు, ఎన్టీఆర్ నట ప్రస్థాన 75 సంవత్సరాల అమృతోత్సవాలు జరుగుతున్న శుభ ఘడియలు మరోవైపు, నటుడిగా నేను 50 ఏళ్ల స్వర్ణోత్సవం పూర్తి చేసుకున్న శుభ సందర్భం ఇంకొక వైపు ఉన్నాయి.

మిగతా 2లో

## ఢిల్లీలో ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన మంద కృష్ణ



ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు
మంద కృష్ణను ప్రత్యేకంగా అభినందించిన చంద్రబాబు

న్యూఢిల్లీ:పద్మశ్రీ పురస్కార గ్రహీత, ఎమ్మార్పీఎస్ (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) వ్యవస్థాపక అధ్యక్షు డు మందకృష్ణ మాదిగ నేడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమయ్యారు. వీరి భేటీ దేశ రాజధాని ఢిల్లీలో జరిగింది.ఇటీవల భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ప్రతిష్ఠాత్మక పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న మందకృష్ణ మాదిగను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేకంగా అభినందించారు. సామాజిక న్యాయం కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న కృషిని ప్రస్తావించారు.అనంతరం, ఇరువురు నేతలు ఎస్సీ వర్గీకరణ ఉద్యమ ప్రస్థానం గురించి చర్చించుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ ఉద్యమంలోని కీలక ఘట్టాలను, ఎదురైన సవాళ్లను, గత అనుభవాలను వారు గుర్తు చేసుకున్నారు. వర్గీకరణ సాధన కోసం జరిగిన పోరాటాలు, ఆనాటి పరిస్థితులపై ఇరువురు నేతలు మాట్లాడుకున్నారు.

## పాకిస్థాన్ కోలుకోవడానికి కనీసం నాలుగైదేళ్లు పడుతుంది: అమిత్ షా



న్యూఢిల్లీ:ఆపరేషన్ సిందూర్ తర్వాత కేంద్ర హోంమంత్రి అమిత్ షా తొలిసారిగా జమ్మూకశ్మీర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ... భారత బలగాల ధైర్యసాహసాలను కొనియాడారు."ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మనం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌కు ప్రతిగా, పాకిస్థాన్ సైన్యం మన సరిహద్దుల్లోని పౌరులపై దాడులకు తెగబడింది. అయితే, మన బీఎ స్ఎఫ్ దళాలు ఈ దాడులను అత్యంత సమర్థవంతంగా తిప్పికొట్టాయి" అని తెలి పా రు. ఈ క్రమంలో పాకిస్థాన్‌కు చెందిన సుమారు 118 పోస్టులను మన బలగా లు నాశనం చేశాయని ఆయన వెల్లడించారు. "శత్రువుల సమాచార, నిఘా వ్యవస్థ లను మనవాళ్లు ఒక్కొక్కటిగా కూల్చివేశారు. ఈ నష్టం నుంచి కోలుకోవడానికి పాకిస్థాన్‌కు కనీసం నాలుగైదేళ్లు పడుతుంది" అని అమిత్ షా పేర్కొన్నారు. బీఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ అందించిన సమాచారం ప్రకారం, పాకిస్థాన్ సైనిక సమాచార, నిఘా వ్యవస్థలకు ఊహించని స్థాయిలో నష్టం వాటిల్లిందని అమిత్ షా తెలిపారు. కొంతకాలం పాటు పూర్తిస్థాయి సమాచార ఆధారిత యుద్ధం చేసే స్థితిలో పాకిస్థాన్ లేదని ఆయన అన్నారు. బీఎస్ఎఫ్ దళాల అప్రమత్తత, స్పష్టమైన వ్యూహరచన, వాటిని విజయవంతంగా అమలు చేసిన తీరును హోంమంత్రి ప్రత్యేకంగా ప్రశంసించారు. భారత సరిహద్దుల్లో ఎలాంటి దాడి జరిగినా, ఆ భారాన్ని మొట్టమొదట మోసేది బీఎస్ఎఫ్ జవాన్లేనని ఆయన గుర్తుచేశారు.జమ్మూకశ్మీర్‌లో తన రెండు రోజుల పర్యటనలో భాగంగా, ఇటీవల పాకిస్థాన్ జరిపిన దాడుల్లో నష్టపోయిన కుటుంబాలను అమిత్ షా పరామర్శించారు. పాక్ దాడుల వల్ల దెబ్బతిన్న ఇళ్లు, వ్యాపార సముదాయాలు, ప్రార్థనా మందిరాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం త్వరలోనే పరిహార ప్యాకేజీని ప్రకటిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పాక్ దాడులతో నష్టపోయిన పలు ప్రాంతాలను స్వయంగా పరిశీలించిన అమిత్ షా, అక్కడి స్థానిక ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.

## బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్తాన్‌కు కంటిమీద కునుకు లేదు: ప్రధాని మోదీ



కాన్పూర్:భారత బ్రహ్మోస్ క్షిపణి పాకి స్థాన్‌కు కంటి మీద కు ను కు లేకుండా చేసిం దని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జమ్మూక శ్మీర్‌లోని పహల్గామ్‌లో ఏప్రిల్ లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' తర్వాత మూడు వారాలకు, కాన్పూర్‌లో ప్రధాని ఈ వ్యాఖ్యలతో పాకిస్థాన్‌పై మరోసారి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ లో దాదాపు రూ. 50,000 కోట్ల విలువైన మౌలిక సదుపా యాల ప్రాజెక్టులను ప్రారంభించిన అనం తరం ప్రధాని మోదీ ప్రసంగించారు.

మిగతా 2లో

# ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

- అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క హామీనీ పూర్తిగా అమలు చేయలేదు
- మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చారు
- చంద్రబాబు మోసాలను ఎండగడుతూ జూన్ 4న 'వెన్నుపోటు దినం' పేరుతో నిరసనలు
- నియోజకవర్గాల్లో ప్రజలతో కలిసి అధికారులకు వినతిపత్రాల సమర్పణ
- ఈ నిరసనలతో చంద్రబాబు కళ్ళు తెరిపిస్తాం

**వైయస్సార్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి**



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:
కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏడాది కాలంలో ఒక్కటి కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలను వెన్నుపోటు పొడిచిందని వైయస్‌ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యా లయంలో జూన్ 4న పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యా ప్తంగా తలపెట్టిన 'వెన్నుపోటు దినం' కార్య క్రమం పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ మోసపూరిత వాగ్ధానాలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏ ఒక్కరోజు కూడా ప్రజల గురించి ఆలోచన చేయని ఒక దుర్మార్గమైన పాలనను దేశంలోనే మొదటిసారిగా చూస్తున్నా మని అన్నారు. ఈ వంచనను ప్రశ్నిస్తూ వైయస్‌ఆర్‌సీపీ తలపెట్టిన వెన్నుపోటు దినం నిరసనలతో ముఖ్యమంత్రి చంద్రబాబు కళ్ళు తెరిపిస్తామని అన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలకు తమ నిరంకుశ, అరాచక విధానాలను పరిచయం చేసింది. కూటమి పార్టీలు మోసపూరిత వాగ్ధానా లతో ప్రజలను భ్రమల్లో పెట్టి అధికారంలోకి వచ్చి జూన్ 4వ తేదీకి ఏడాది అవుతోంది. ఒక్క ఎన్నికల హామీని కూడా పూర్తిగా అమలు చేయకుండా, అడ్డంగా ప్రజలను మోసం చేయడం చరిత్రలో ఎప్పుడూ జరిగి ఉండదు. దానిని ప్రశ్నిం చకుండా రాష్ట్రంలో ప్రభుత్వమే భయోత్పాతాన్ని సృష్టించిన చరిత్ర కూడా ఎప్పుడూ ఎవరూ చూసి ఉండరు. అధికారంలో వచ్చిన తొలిరోజు నుంచే ఇచ్చిన హామీల అమలుకు శ్రీకారం చుడుతూ, ఏడాదిలోనే తొంబై తొమ్మిది శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌ది. అలాగే విప్లవా త్మక వ్యవస్థలను సృష్టించి, ఆచరణలోకి తీసుకువచ్చి, ప్రజల వద్దకే సుపరిపాలనను తీసుకువెళ్ళి అందించి చరిత్ర సృష్టించారు. దానికి భిన్నంగా ఆ వ్యవస్థలను విధ్వంసం చేస్తూ, అరాచక పాల నను ఏడాది లోనే చంద్రబాబు ప్రజలకు చవిచూపించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి దారుణాలకు పాల్పడవచ్చో కూడా చంద్రబాబు నిరూపించారు.

మిగతా 2లో

## ఆత్మస్తుతి-పరనిందకే మహానాడు పరిమితం

**అధికారంలో కొనసాగడంపై అడుగడునా అభద్రతాభావం**
**ఒక్క హామీ అయినా నెరవేర్చామని చెప్పుకోలేని నిస్సహాయత**
**ఏడాది పాలనలో చంద్రబాబుకు ప్రజలిచ్చిన మార్కులు గుండుసున్నా**
**కేతిగాళ్ళు, హాస్యగాళ్ళతో కామెడీ స్కిట్స్**
**వైకుంఠపాళీ ఆటతోనే చంద్రబాబుకు అధికారం**
**డర్టీ పాలిటిక్స్‌కు ఆద్యుడే చంద్రబాబు**
**మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం**



ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:
కడపలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు ఆత్మస్తుతి-పరనిందకే పరిమితమైందని మాజీ మంత్రి అంబటి రాంబాబు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన తెచ్చు కున్న అధికారం ఎంతకాలం కొనసాగుతుందోననే అభద్రతాభావంను చంద్రబాబు, లోకేష్‌లు మహానాడులో అడుగుడునా వ్యక్తం చేశారని అన్నారు. ఏడాది పాలనలో ఒక్క హామీని కూడా నెరవేర్చలేని అసమర్ధ కూటమి పాలనకు ప్రజలు ఇచ్చినవి సున్నా మార్కులేనని అన్నారు.

మిగతా 2లో

2 శనివారం మే 31 2025
ప్రజాభూమి

## బ్రహ్మోస్' దెబ్బకు పాకిస్థాన్‌కు కంటిమీద కునుకు లేదు

మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల నుంచి భారత సైనిక దళాల పరాక్రమం వైపు ప్రసంగాన్ని మళ్లించిన ఆయన, "మనం పాకిస్థాన్‌లోకి వందల మైళ్లు చొచ్చుకెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ప్రకటించారు. "మన సాయుధ బలగాల వీరోచిత చర్యలతో పాకిస్థాన్ సైన్యం యుద్ధాన్ని ఆపమని వేడుకోవాల్సి వచ్చింది" అని వెల్లడించారు. కాన్పూర్ ప్రసంగంలో, ఆపరేషన్ సిందూర్ భారతదేశ సైనిక శక్తి'ని ప్రపంచానికి చాటిచెప్పిందని ప్రధాని ఉద్ఘాటించారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణి గురించి ప్రత్యేకంగా ప్రశంసించారు. "బ్రహ్మోస్ క్షిపణి పాకిస్థాన్ సైన్యానికి నిద్రలేని రాత్రులను మిగి ల్చింది" అని ఆయన పేర్కొన్నారు.భారత క్షిపణులు - మే 9, 10 తేదీల రాత్రులలో ప్రయోగించినవి - తమ దేశంలోని అనేక లక్ష్యాలను ఛేదించాయని పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ మరోసారి ధృవీకరించిన నేపథ్యంలో ప్రధాని మోదీ బ్రహ్మోస్ గురించి ప్రస్తావించడం గమనార్హం. బ్రహ్మోస్‌తో సహా భారత క్షిపణుల దాడి పాక్ సైన్యాన్ని అప్రమత్తం చేసిందని అజర్‌బైజాన్‌లో షరీఫ్ వ్యాఖ్యానించారు.

# సంపాదకీయం

## అమెరికాలో చదువుకునే తెలుగు రాష్ట్రాల విద్యార్థుల తల్లిదండ్రులకు అలర్ట్




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న చర్యల వల్ల తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు అని చెప్పవచ్చు. ముఖ్యంగా అమెరికా వెళ్లి ఉన్నత చదువుల కోసం, ఉపాధి కోసం కష్టపడి ప్రయత్నిస్తున్న వారికి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకునే నిర్ణయాలు ఒక శరాఘాతంగా మారుతున్నాయని చెప్పవచ్చు. తాజాగా భారతీయ విద్యార్థుల పైన పలు ఆంక్షలు విధిస్తూ అందులో భాగంగా విద్యార్థి వీసాల ఇంటర్వ్యూలను కూడా తాత్కాలికంగా వాయిదా వేస్తూ ప్రకటించారు. దీంతో అమెరికా వెళ్లాలనే కలలుగానే విద్యార్థులకు ట్రంప్ తీసుకున్న నిర్ణయం తీవ్ర ఇబ్బందులు కలగజేస్తుందని చెప్పవచ్చు. అమెరికా వచ్చే విదేశీ విద్యార్థుల్లో భారతీయులు ఎక్కువగా ఉంటారు. అందులోనూ తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థులే ఎక్కువగా అమెరికాకు వచ్చి ఉన్నత విద్యాభ్యసించేందుకు మక్కువ చూపిస్తూ ఉంటారు. అయితే తాత్కాలికంగా వీసా ఇంటర్వ్యూ లను నిలిపివేయడం వెనక గల కారణాలు ఏంటో ఇంకా తెలియ రాలేదు. తాజాగా విద్యార్థి వీసాల కోసం ఎవరైతే అప్లై చేసుకున్నారో వారి సోషల్ మీడియా ఖాతాలను మరింత కూలంకషంగా పరిశీలిస్తామని ఇటీవల ట్రంప్ సర్కార్‌కు చెందిన ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. ముఖ్యంగా అమెరికాకు వ్యతిరేకంగా ఎవరైతే సోషల్ మీడియాలో పోస్టులు చేస్తారో వారి పైన ఇకపై అమెరికా వీసాలు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకున్నట్లు విదేశాంగ నిపుణులు భావిస్తున్నారు. ఇటీవల హార్వార్డు విశ్వవిద్యాలయం పైన కూడా డోనాల్డ్ ట్రంప్ పెద్ద ఎత్తున విమర్శలు చేశారు. అక్కడ విదేశీ విద్యార్థులను కూడా టార్గెట్ చేస్తూ ఆయన పలు చర్యలు తీసుకునేందుకు హార్వాడ్ విశ్వవిద్యాలయం విభాగాన్ని ఆదేశించారు. అయితే డోనాల్డ్ ట్రంప్ తీసుకునే చర్యల వల్ల ఎక్కువగా తెలుగు రాష్ట్రాలకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురి చెందుతున్నారు. ముఖ్యంగా భారతదేశ నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు అమెరికాకు ఎంఎస్ వంటి ఉన్నత విద్యను అభ్యసించడానికి పెద్ద ఎత్తున వస్తుంటారు. ప్రతి సంవత్సరం దాదాపు 3 లక్షలకు పైగా విద్యార్థులు అమెరికా వస్తుంటారు. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు ఎక్కువ మొత్తంలో ఉంటారు. ఈ సందర్భంగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఎవరైతే చదువుకోవాలని ఆశపడుతున్నారో వారు తీసుకోవాల్సిన జాగ్రత్తల పైన స్థానిక ఎన్ఆర్ఐ తెలుగు సంఘాల వారు అనేక సూచనలు చేస్తున్నారు. అవేంటో ఇప్పుడు చూద్దాం.అమెరికాలో చదవాలనుకునే విద్యార్థులు చేయకూడని పనులు ఇవే సోషల్ మీడియా పైన అమెరికా ప్రభుత్వం ఎక్కువగా ఫోకస్ పెడుతోంది కనుక మీ సోషల్ మీడియా ఖాతాలను జాగ్రత్తగా చూసుకోండి. ఎట్టి పరిస్థితుల్లోనూ మీ సోషల్ మీడియా ఖాతాల్లో అమెరికా వ్యతిరేకంగా పోస్టులు లేకుండా జాగ్రత్త పడండి.మీ GRE స్కోరును బట్టి విశ్వవిద్యాలయం ఎంపిక అనేది ఉంటుంది. కావున మీరు విశ్వవిద్యాలయం ఎంపిక చేసుకునే క్రమంలో రేటింగ్ చూసుకొని విశ్వవిద్యాలయాన్ని ఎంపిక చేసుకోండి. తద్వారా భవిష్యత్తులో ఇబ్బందులు లేకుండా ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా అమెరికాలో ఉద్యోగం వంటివి చేయకుండా జాగ్రత్త పడండి. ముఖ్యంగా అమెరికాలో చదువుకునే విద్యార్థులు ఎట్టి పరిస్థితులను అక్కడి రాజకీయ కార్యకలాపాల్లో పాలుపంచుకోకుండా మీ అకాడమిక్ ఇంట్రెస్ట్ పైనే దృష్టి పెట్టండి. క్లాసులకు వెళ్లడంతో పాటు మీ అకాడమిక్ స్కోర్ పైన ఎక్కువగా దృష్టి పెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు పాల్పడితే, వెంటనే మీ వీసా క్యాన్సిల్ అయ్యే అవకాశం ఉంటుందని కూడా తెలుగు సంఘాల వారు హెచ్చరిస్తున్నారు.

# ఏడాది పాలనలో ఓటు వేసిన ప్రజలకు వెన్నుపోటు

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు ఇచ్చిన హామీలపై ఆనాడే వైయస్ జగన్ స్పందిస్తూ, వాటిని అమలు చేసే ఉద్దేశం చంద్రబాబుకు లేదని, ప్రజలను మోసం చేయడానికే ఇటువంటి హామీలు ఇస్తున్నారని చాలా స్పష్టంగా చెప్పారు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన చంద్రబాబు తాను ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం చాలా కష్టమని చెబుతున్నారు. సంపద సృష్టిస్తానని, పేదల బతుకుల్లో వెలుగులు తీసుకువస్తానంటూ మాట్లాడిన చంద్రబాబు ఇప్పుడు పీ-4 అంటూ కొత్త డ్రామాలు మొదలు పెట్టారు. పేదరికంను నిర్మూలించే బాధ్యత నుంచి తప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇటువంటి మోసం బహుశా ఎక్కడా మనకు కనిపించదు. 1995లో సొంత మామనే వెన్నుపోటు పొడిచి చంద్రబాబు అధికారంలోకి వచ్చారు. తరువాత 1999, 2014, 2024లోనూ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారు. గతంలో హామీలను అమలు చేస్తానంటూ అబద్దాలు చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు బరితెగించి, హామీలను అమలు చేయడం కుదరదంటూ అడ్డంగా మాట్లాడుతున్నాడు. - రాష్ట్ర వ్యాప్తంగా వెన్నుపోటు దినం ర్యాలీలుచంద్రబాబు సీఎంగా తొలి ఏడాదిలోనే రూ.1.49 లక్షల కోట్లు అప్పులు చేశారు. ఆ సొమ్ము దేనికి వినియోగించారో తెలియదు. ఆనాడు మామకు వెన్నుపోటు పొడిస్తే, ఈ రోజు నేరుగా తనను నమ్మి ఓటు వేసిన ప్రజలకే వెన్నుపోటు పొడిచారు. దీనిని ప్రశ్నిస్తూ వైయస్ఆర్‌సీపీ వెన్నుపోటుదినంను నిర్వహిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో పార్టీ శ్రేణులు ర్యాలీలుగా వెళ్ళి స్థానికంగా ఉన్న అధికారులకు మెమోరాండంలు సమర్పిస్తాయి. ఎన్నికల హామీలను అమలు చేయాలని, ఈ ఏడాది కాలంగా ప్రజలకు ఇస్తామన్న అన్ని పథకాల లబ్ధిని దానిని తక్షణం విడుదల చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులతో పాటు మోసపోయిన ప్రజలు కూడా పాల్గొని, ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిస్తున్నామని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రులు ధర్మాన కృష్ణదాస్, ఆదిమూలపు సురేష్, అంబటి రాంబాబు, సాకె శైలజానాథ్, ఎమ్మెల్సీలు లేళ్ళ అప్పిరెడ్డి, కల్పలతారెడ్డి, కుంభా రవి, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు, నాయకులు అంకంరెడ్డి నాగ నారాయణమూర్తి, ఎన్.చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్మూరి కనకారావు, చల్లా మధుసూధన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, పేరాడ తిలక్ తదితరులు పాల్గొన్నారు

# ఆత్మస్తుతి-పరనిందకే మహానాడు పరిమితం

మొదటిపేజీ తరువాయి

ప్రజలకు తాము చేసిన వంచనను దాచేయడానికి, తన పార్టీలో ఉన్న కొంతమంది కేతిగాళ్లతో, హాస్యగాళ్లతో కామెడీ డైలాగులు చెప్పించి, ప్రజలను డైవర్ట్ చేయడానికి ప్రయత్నించారని ధ్వజమెత్తారు.

ఇంకా ఆయనేమన్నారంటే...

రాయలసీమలోని కడప వైయస్ఆర్‌సీపీకి బలమైన ప్రాంతం. ఇక్కడ వ్యూహాత్మకంగా టీడీపీ మహానాడును నిర్వహించి వైయస్ఆర్‌సీపీని దెబ్బతీస్తున్నామని నిరూపించుకునేందుకు తంటాలు పడింది. అధికారంలో ఉన్న రాజకీయపార్టీగా చాలా ఖర్చు పెట్టి ఆర్భాటంగా మహానాడును నిర్వహించారు. బూతులు, భజనలు, మభ్యపెట్టే మాటలు, కబుర్లు, అణువణువునా రాజకీయ అభద్రత మొత్తంగా ఈ మూడు రోజుల మహానాడులో కనిపించనవి ఇవే. మహానాడులో తాము ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ సహా మొత్తంగా 143 హామీల్లో కనీసం మూడింటి గురించి కూడా తాము నెరవేర్చాము అని చెప్పలేకపోయారు. ఏడాది కాలంలో నేను ఇది చేశానని చెప్పుకోలేని దౌర్భగ్యపు పరిస్థితి చంద్రబాబుది.

ఎవరిది హీరోయిజం...

మాట తప్పకుండా 99 శాతం నిలబెట్టుకున్న ఘనత వైయస్ జగన్‌ది. మరి ఆయన ధీరుడా... ఇచ్చిన హామీలను గాలికొదిలేసి ప్రజలకు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు ధీరుడా? ఎవరిది హీరోయిజం? కడపలో ఒక మీటింగ్, ఒక మహానాడు పెట్టుగానే హీరో అయిపోయాయని చంద్రబాబు భ్రమపడుతున్నారు. ఈ ఏడాది పాలనలో కూడా అన్ని సబ్జెక్టుల్లోనూ విద్య, వైద్యం, ఆరోగ్యం, వ్యవసాయం ఇలా అన్ని సబ్జెక్టుల్లోనూ చంద్రబాబుకు సున్నా మార్కులే వచ్చాయి. మరి ఏరకంగా ఆయన హీరో అవుతావు. పేద ప్రజలకు రూ.2.73 లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో బదిలీ చేసిన జగన్ హీరోనా? లేక వారి దగ్గర తినే కంచం లాగేసుకున్న చంద్రబాబు హీరోనా? ఖచ్చితంగా చంద్రబాబు ఈ రాష్ట్రానికి, ప్రజలకు పక్కా విలన్. రైతు భరోసా కింద గతేడాది రూ.20వేలు, ఈ ఏడాది రూ.20వేలు. మొత్తంగా ఈ రూ.40 వేలు ఎప్పుడు ఇస్తారో మహానాడులో చెప్పలేకపోయారు. అమ్మ ఒడికి పేరు మార్చారు. ఈ పథకం కింద అధికారంలోకి వస్తే ఎంత మంది పిల్లలు ఉంటే అంత ఇస్తామని అన్నారు. ఒకరికి రూ.15వేలు, ఇద్దరికి రూ.30వేలు, ముగ్గురు ఉంటే రూ.45వేలు, నలుగురు ఉంటే రూ.60 వేలు ఇలా ఇస్తామంటూ గొప్పగా చెప్పారు. కనీసం ఒక్కరికైనా ఇచ్చారా చంద్రబాబూ? గతంలో ఇచ్చిన హమీలను నెరవేరుస్తామని మరో కొత్త హామీ ఇచ్చిన ఘనుడు చంద్రబాబు. నిరుద్యోగ భృతి గురించి చెప్పాలంటే నెలకు రూ.3వేల చొప్పున తొలి ఏడాది రూ.36 వేల పెండింగ్, ఈ ఏడాది ఇవ్వాల్సిన రూ.36 వేలు. కనీసం దాని ప్రస్తావన లేదు. ఆడబిడ్డ నిధి కింద గతేడాది ఇవ్వాల్సి రూ.18 వేలు, ఈ ఏడాది ఇవ్వాల్సిన రూ.18వేలు. ఎప్పుడు ఇస్తారో చెప్పే దమ్ము లేక చంద్రబాబు నానా తంటాలు పడ్డారు. పెన్షన్లు వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వంలో 66 లక్షల మందికి ఇచ్చాం. ఇవాళ కూటమి ప్రభుత్వంలో వాటిలో 4 లక్షలు తగ్గించారు. పెన్షన్ దారుడు మరణిస్తే వెంటనే మేం అతని భార్యకు పెన్షన్ ఇచ్చేవాళ్లం. కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో దీనికి దిక్కూమొక్కూ లేదు. కనీసం ఉచిత బస్సు ప్రయాణం కూడా లేదు. ఈ చిన్న హామీని కూడా ఎప్పుడు నెరవేరుస్తాడో చంద్రబాబు చెప్పలేకపోయాడు. కడపలో బ్రహ్మాండమైన సభ పెట్టామని డబ్బా కొట్టుకోవడం కాదు, ఎన్ని హామీలను నెరవేర్చామని చెప్పుకుంటే వారి గొప్పతనంను అందరూ అభినందించేవారు.

అడ్డదోవలో అధికారంలోకి రావడంలో చంద్రబాబు నేర్పరి

రాజకీయాల్లో వైకుంఠపాళి వద్దు అని చంద్రబాబు అనడం హాస్యాస్పదంగా ఉంది. వైకుంఠపాళి రాజకీయాలు చంద్రబాబువే. మొదట కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే, మంత్రి అయ్యారు. తరువాత మామ ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి ఒకేసారి నిచ్చెన ఎక్కి ప్రజా మద్దతు లేకపోయినా చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాడు. ఆ తర్వాత ఎన్టీఆర్ కుటుంబసభ్యులను పూర్తిగా పక్కకుపెట్టేశారు. గత ఎన్నికల్లో ప్రజలకు అనేక హామీలు ఇచ్చి, వారిని నమ్మించి అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు వారిని వెన్నుపోటు పొడిచారు. ఏరోజూ సింగిల్ గా ఎన్నికల్లో గెలవలేదు. ఇప్పుడు కూడా రెండు పార్టీలను కలుపుకుంటేగాని గెలవకలేకపోయాడు. చివరకు తన కొడుకు లోకేష్ ను కూడా ఎమ్మెల్సీని చేసి, మంత్రిని చేశాడు. ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల్లో అందర్నీ తొక్కిపెట్టి పార్టీని గుప్పిట్లోకి తెచ్చుకున్నాడు. వైకుంఠపాళి రాజకీయాలంటే చంద్రబాబువి తప్ప మరెవ్వరికీ కావు. చంద్రబాబులా మేం వైకుంఠపాళి రాజకీయాలు నడపలేదు. ప్రజల మద్దతుతో, వారి ఆశీర్వాదాలతో జగన్ గారు రాజకీయంగా ప్రతి మెట్టు ఎక్కుతూ పైకి వచ్చాడు. జగన్ గారి రాజకీయ ఎదుగుదలలో ఎవరి దయ, దాక్షిణ్యం లేదు. అంతా ప్రజల మద్దతు తప్ప. రాజకీయాల్లో ఎలా ఉండకూడదో దానికి ప్రత్యక్ష ఉదాహరణ చంద్రబాబు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత ఎలా నిలబెట్టాలో దానికి నిలువెత్తు ఉదాహరణ వైయస్ జగన్.

చంద్రబాబు స్ట్రైకింగ్ రేట్ పెద్ద జోక్

తమకు 93 శాతం స్ట్రైక్ రేట్ అని చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నాడు. ముగ్గురు కలిస్తే వచ్చిన స్కోరు అది. టీడీపీ, జనసేన, బీజేపీ టీంలు కలిసి ఆడితే వచ్చిన స్కోర్ అది. ఒక్కసారి చంద్రబాబు మాత్రమే బ్యాటింగ్ చేసి చూస్తే, క్లీన్ బౌల్డ్ అవుతాడో, డకౌట్ అవుతాడో తెలుస్తుంది. ఏడాది చంద్రబాబు ఇన్నింగ్స్‌లో ఇప్పటికీ స్కోరు సున్నాయే. వచ్చే నాలుగేళ్లూ అంతే. ఇక తట్టాబుట్టా సర్దుకుని ఇంటికి పోవడమే తరువాయి. చివరకు చంద్రబాబు ఏ స్థాయికి దిగిపోయాడు అంటే తనను పొగిడేవాడు లేక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పొగిడించుకునే ప్రయత్న చేశాడు. AIతో డూప్ ఎన్టీఆర్‌ను తయారుచేసి, చంద్రబాబును, లోకేష్ ను ఎన్టీఆర్ పొగిడినట్టుగా చూపించుకున్నారు. ఎన్టీఆర్‌ను పదవి నుంచి లాగేసిన తరువాత, ఆయనను తీవ్రంగా మానసిక క్షోభకు గురి చేసిన తరువాత దానికి కారణమైన చంద్రబాబును గురించి ఆయన ఎలా మాట్లాడారో రాష్ట్ర ప్రజలు మరిచిపోయారని అనుకుంటున్నారు. 'జామాతా దశమ గ్రహం' అంటూ చంద్రబాబును ఉద్దేశించి ఎన్టీఆర్ అన్నారు. ఔరంగజేబులా తండ్రిని, కుటుంబాన్ని నాశనం చేసి రాజకీయాల్లోకి రావాలని అనుకున్న చంద్రబాబు పేరు ఎత్తడం కూడా తనకు ఇష్టం లేదని ఎన్టీఆర్ మాట్లాడారు. ఎన్టీఆర్ పేరు, ఆయన ఫోటోలతో మహానాడు ప్రాంగణాన్ని అలంకరించారు. కానీ ఆయన ఫ్యామిలీని మాత్రం పూర్తిగా ఈ మహానాడుకు దూరంపెట్టారు. బావకి భజనచేసే బాలకృష్ణ కూడా కనిపించలేదు, ఇతర కుటుంబ సభ్యులెవ్వరూ కనిపించలేదు. నందమూరి మహానాడు కాస్తా నారా మహానాడు అయిపోయింది. ఎన్టీఆర్‌పై ప్రేమ, భక్తి ఉన్నట్లు చంద్రబాబు నటిస్తూ ఉంటారు. తాను కేంద్రంలో ఉన్న పార్టీతో పొత్తులో లేకపోతే, ప్రతి మహానాడులో ఎన్టీఆర్‌కు భారత రత్న కావాలని అడుగుతాడు. తాను పొత్తులో ఉన్న పార్టీ కేంద్రంలో ఉంటే మాత్రం భారతరత్న ఇవ్వాలని మాత్రం అడగడు. ఇంతకన్నా మోసం ఉంటుందా అని చంద్రబాబు ఆలోచించుకోవాలి.

డర్టీ పాలిటిక్స్‌కు ఆద్యుడు చంద్రబాబే

ఆపరేషన్ క్లీన్ పాలిటిక్స్ అని చంద్రబాబు మాట్లాడుతున్నాడు. పాలిటిక్స్ నుంచి క్లీన్ చేయాలంటే ముందు ఈ తెలుగుదేశం పార్టీని, చంద్రబాబును ఊడ్చి పారేయాలి. రాజకీయాల్లో సారాను, ఓటుకు డబ్బును తీసుకొచ్చింది ఈ చంద్రబాబే. రాజకీయాల్లో చెత్తనే ఏరేయాలంటే చంద్రబాబుతో పాటు ఏరేస్తే తప్ప రాజకీయాలు క్లీన్ కావు. రాజకీయ ముసుగులో ఉగ్రవాదులు అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నాడు. 'ఆపరేషన్ సింధూర్' స్ఫూర్తితో వారిని ఏరేయాలంటున్నాడు. గతంలో మోడీని ఉగ్రవాది అని, ఇప్పుడు మోడీ తప్ప మాకు వేరే దిక్కులేదనే స్థాయికి చంద్రబాబు పడిపోయాడు. ఆరోజు బూతులు తిట్టి ఇవాళ వారికి రోజూ నీతులు పంచుతున్నాడు. రెండెకరాల నుంచి.. ఆయన మాటల్లోనే రూ.లక్ష కోట్లు సంపాదించిన చంద్రబాబు కన్నా ఆర్థిక ఉగ్రవాదులు ఎవరు ఉంటారు. ఇవాళ రాష్ట్రంలో ఇసుక, మట్టి, లిక్కర్, రాజధాని పనుల్లో అవినీతి వ్యవహారాలతో మొత్తం మేసేసి ప్రజల ఖజానాను పూర్తిగా దోచేస్తున్న నయా ఉగ్రవాదులు, తీవ్రవాదులు వారు కాదా? రెండెకరాల నుంచి దేశంలోనే రిచెస్ట్ సీఎం ఎలా అయ్యావు చంద్రబాబు?

సంస్కారహీనంగా కుటుంబాల గురించి మాట్లాడారు

కడప మహానాడు ఘోరంగా ఫెయిల్ అయ్యింది. కానీ చంద్రబాబు మాత్రం మహానాడు అద్భుతంగా విజయవంతం అయ్యిందని చాటుకుంటున్నాడు. అది నిజమా? కాదా అని తెలుసుకునేందుకు చెతులెత్తాలని ఆయనే సభకు వచ్చిన వారిని అభ్యర్థిస్తున్నారు. ఇది చూస్తుంటే ఆయనలోని అభద్రతాభావం చాలా స్పష్టంగా కనిపిస్తోంది. తుస్సుమన్న మహానాడును గొప్పగా చేశామనేందుకు మహానాడు సభలో గావుకేకలు పెట్టారు. తోలుబొమ్మలాటలో కేతిగాళ్లు మాదిరిగా, బుర్రకథలో హాస్యగాడు మాదిరిగా పక్క రాష్ట్రమైన తెలంగాణ నుంచి, ఈ రాష్ట్రంలో బాధ్యత లేని, ఫెయిలైన కొంతమంది చేత స్కిట్లు చేయించే ప్రయత్నం చేశాడు. తెలంగాణలో నర్సిరెడ్డి అనే పొలిటికల్ మీటింగ్స్‌లో స్కిట్లు చేసే కేతిగాడిని తీసుకువచ్చారు. అతడు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా పనిచేసిన కేసీఆర్, జగన్ గారిని ఉద్దేశించి ఇష్టానుసారం మాట్లాడాడు. మరి అదే విధంగా మేం కూడా చంద్రబాబును బొల్లిగాడు అనొచ్చా?, లోకేష్‌ను పప్పుగాడు అని అనోచ్చా? మాకు సంస్కారం ఉంది కాబట్టే సంయమనం పాటిస్తున్నాం. తల్లీచెల్లి అంటూ వైయస్ జగన్ గారిని ఉద్దేశించి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడారు. మేం కూడా లోకేష్ తల్లి గురించి, మేనత్తల గురించి మాట్లాడితే ఇలాగే ఆస్వాదిస్తారా? ఏనాడైనా లోకేష్ తన మేనత్తలను ఇంటికి పిలిచి బట్టలు పెట్టాడా? కుటుంబ విషయాల గురించి మాట్లాడటం మొదలు పెడితే మేం కూడా మాట్లాడగలమని గుర్తుంచుకోండి. సంస్కారహీనంగా మాట్లాడే సంప్రదాయాన్ని ప్రోత్సహిస్తే, అటువంటి పరిణామాలు మీకు కూడా ఎదురవుతాయి.

మీడియా ప్రతినిధుల ప్రశ్నలకు సమాధానమిస్తూ....

పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టాలంటే మళ్ళీ వైయస్ జగన్ అధికారంలోకి రారు అని రాసిస్తారా అని అడుగుతున్నారని లోకేషే చెబుతున్నారు. పారిశ్రామికవేత్తలకు వచ్చే ఎన్నికల్లో వైయస్ఆర్‌సీపీ ఘన విజయం సాధించి, వైయస్ జగన్ సీఎం అవుతారని అర్థమవుతోంది. అందుకే తొలి ఏడాది మహానాడులోనే మళ్ళీ మమ్మల్నే గెలిపించాలని లోకేష్ అందరినీ వేడుకుంటున్నారు. ఆయనలోని అభద్రతాభావం బయటపడుతోంది.తన రెడ్‌బుక్ చూసి ఒకరికి గుండెజబ్బు, మరొకరు బాత్రూంలో పడిపోయారని లోకేష్ మాట్లాడుతున్నారు. అధికారంలో ఉన్నామనే అహంకారంతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. లోకేష్‌కు ముందుంది ముసళ్ళ పండుగ. మొత్తం ప్రభుత్వాన్ని తన చెప్పుచేతల్లో పెట్టుకుని, ముడుపులు స్వీకరించడం, వైయస్ఆర్‌సీపీ వారిపై తప్పుడు కేసులు పెట్టడంలో బిజీగా ఉన్నారు. కాలం ఎప్పుడూ ఇలాగే ఉండదు. మళ్ళీ వైయస్ జగన్ ప్రజాబలంతో అధికారంలోకి వస్తారు. చంద్రబాబు, లోకేష్‌ల మాటలు వింటుంటేనే ఆ విషయం అర్థమవుతోంది.

## సమష్టిగా చేస్తే ఏదైనా సాధ్యం

మొదటిపేజీ తరువాయి

నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు: కడపలో 3 రోజుల మహానాడు విజయవంతమైనందుకు రాష్ట్ర నలుమూలల నుంచి తరలివచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు మంత్రులు సవిత, మండిపల్లి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్ల శ్రీనివాస్ తెలిపారు. మహానాడు బహిరంగ సభకు లక్షల మంది ప్రజలు తరలి రావడంతో పాటు ప్రకృతి కూడా సహరించి ఖచ్చితమైన సమయానికే మహానాడు విజయవంతంగా పూర్తి అయిందని నేతలు తెలియజేశారు.

## ఎన్టీఆర్ జాతీయ అవార్డు రావడం దైవనిర్ణయం

మొదటిపేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పద్మభూషణ్‌తో సత్కరించిన ఇలాంటి తరుణంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నుంచి 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'ని నాకు ప్రకటించడం నా అదృష్టంగా, దైవ నిర్ణయంగా, నాన్నగారి ఆశీర్వాదంగా భావిస్తున్నాను" అని అన్నారు.ఇంతటి ప్రతిష్ఠాత్మకమైన పురస్కారానికి తనను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపకుంటున్నానని బాలకృష్ణ వెల్లడించారు. "ప్రపంచం నలుమూలలా ఉన్న తెలుగు ప్రజల దీవెనలు, నాన్నగారి చల్లని కృప, భగవంతుని ఆశీర్వాదాలు నాకు ఎల్లవేళలా ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను" అని బాలకృష్ణ తన ప్రకటనలో పేర్కొన్నారు.నందమూరి బాలకృష్ణ ఇటీవలే భారత ప్రభుత్వం నుంచి పద్మభూషణ్ పురస్కారాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం నుంచి తన తండ్రి పేరు మీదుగా ఏర్పాటు చేసిన 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు'కు ఎంపిక కావడం ఆయన సినీ ప్రస్థానంలో మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ వార్తతో నందమూరి అభిమానులు, తెలుగు సినీ ప్రముఖులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# మే 31న ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ

**- జిల్లాలో 2,27,786 పెన్షన్లకు రూ. 98.11 కోట్లు విడుదల**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**

జూన్ 1వ తేదీ ఆదివారం కావడంతో ఈ నెల 31వ తేదీనే ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేపట్టడం జరుగుతుందని.. పేదల సేవలో స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్లను పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.జిల్లాలో మే 31న చేపట్టే ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల కింద 2,27,786 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా కృషిచేయాలన్నారు. శుక్రవారం కలెక్టర్ లక్ష్మీశ.. డీఆర్‌డీఏ పీడీ, ఆర్‌డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీపై టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. పేదల సేవలో.. స్ఫూర్తికి అనుగుణంగా పెన్షన్ల పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తిచేసేందుకు సూచనలు చేశారు. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పెన్షన్ల పంపిణీ జరిగేలా చూడాలన్నారు. పంపిణీ సమయంలో ఇబ్బందిలేకుండా ఉండేందుకు పెన్షన్ రకాన్నిబట్టి నగదు మొత్తాన్ని బండిల్‌గా సిద్ధం చేసుకోవాలన్నారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ఉండేందుకు నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పంపిణీ ప్రక్రియను పర్యవేక్షించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.టెలీకాన్ఫరెన్స్‌లో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, మునిసిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి

**ప్రజా భూమి విశాఖ ప్రతినిధి**



గాజువాక నియోజకవర్గం 64 వ వార్డ్ దిబ్బపాలెం గ్రామం లో లికమ్యూనిటీ హాల్ చుట్టూ కాంపౌండ్ వాల్ మరియు ప్లాట్ఫామ్ పనులును దగ్గరుండి పరిశీలించి...పని యొక్కనాణ్యతను తెలుసుకొని దగ్గర ఉండి వేయిస్తున్న డిప్యూటీమేయర్ దల్లి గోవిందరెడ్డిఈ కార్యక్రమంలో64 వ వార్డ్ అధ్యక్షులు చోడిపిల్లి మునలయ్య , కదిరి సత్య గంటిపిల్లి లక్ష్మయ్య కూటమినాయకులు, కమిటీ కుర్రవాళ్ళు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## జిల్లాలో నూతన పరిశ్రమల స్థాపనకు అనువైన మౌలిక సదుపాయాల కల్పన

**నూతన పరిశ్రమలు నెలకొల్పే పారిశ్రామికవేత్తలకు పూర్తి సహకారం**
**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**





**ప్రజా భూమి విశాఖ ప్రతినిధి**

పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే పారిశ్రామిక ఔత్సాహికులకు అన్ని విధాలుగా పూర్తి సహకారం అందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇండస్ట్రియల్ ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డీఐఈపీసీ) సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా గత సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న చర్యలపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమలు నెలకొల్పేందుకు ముందుకు వచ్చే వారికి అధికారులు సంపూర్ణ సహకారం అందించాలని సూచించారు. ఔత్సాహికులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి, వీలైనన్ని పారిశ్రామిక యూనిట్లు జిల్లాలో నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే నడుస్తున్న పారిశ్రామిక కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే త్వరితగతిన.పరిష్కరించాలని, అక్కడ నుంచి వచ్చే వినతులపై వేగంగా స్పందించి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.వనరులను సద్వినియోగం చేసుకుంటూ పారిశ్రామికంగా అభివృద్ధి పథంలో నడిపేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. గంగవరం పోర్టు నుండి నేషనల్ హైవే రోడ్డు కనెక్టివిటీ, ఏపీఐఐసీ ఇండస్ట్రీస్ నందు 30 వ్యక్తిగత యూనిట్లకు వాటర్ టాక్స్ , ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ మరియు మధురవాడ ఐటి పార్క్ వద్ద బస్టాప్ ల ఏర్పాటు, ఏపీఐఐసీ ఐలా, ఆటోనగర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ప్రైవేటు వ్యక్తుల భారీ వాహనాల పార్కింగ్, పీఎం విశ్వకర్మ యోజన పథకం, సింగిల్ విండో క్లియరెన్స్ తదితర అంశాలపై చర్చించిన జిల్లా కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమీక్షా సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం., వి. ఆదిశేషు, వివిధ పరిశ్రమల నిర్వాహకులు, ఐలా ప్రతినిధులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నార

## ట్రాఫిక్ అంతరాయం.. పార్కింగ్ ఇబ్బందులు లేకుండా యోగా డే నిర్వహించాలి

**ప్రధాన వేదికతో పాటు, అదనపు వేదికల వారీగా సమీక్షించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్**



**ప్రజా భూమి విశాఖ ప్రతినిధి**

విశాఖపట్టణంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొనే ప్రజలు ఆయా వేదిక వద్దకు సులభంగా చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ అంతరాయం, పార్కింగ్ ఇబ్బందులు లేకుండా ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఆ రోజు కాళీమాత టెంపుల్ నుంచి భీమిలి వరకు ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసే వేదికలతో పాటు, అనువైన ప్రాంతాల్లో మరొక 25 అదనపు వేదికలు ఏర్పాటు చేస్తున్నామని అక్కడ అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తూ పక్కా ఏర్పాట్లు చేయాలని నిర్దేశించారు. ఏ ప్రాంతం వారు ఏ కంపార్ట్మెంట్ కు చేరుకోవాలి.. ఏ వాహనం ఎక్కడికి చేరుకోవాలి అనే అంశాలపై అందరికీ అవగాహన ఉండాలని, తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాన వేదికతో పాటు ఎంజీఎం గ్రౌండ్, వీఎంఆర్డీఏ పార్కు, అప్పూఘర్ ఎగ్జిబిషన్ గ్రౌండ్, విశాఖ వ్యాలీ రోడ్డు, రుషికొండ, గీతం కళాశాల, సాయిప్రియ రిసార్ట్స్, ప్రేమ సమాజం, రామానాయుడు స్టూడియో కింది భాగంలో, కాపులుప్పాడ, చేపలుప్పాడ, భీమిలి హౌసింగ్ బోర్డు లేఅవుట్లో, ఐఎన్ఎస్ కళింగ సమీపంలోని మైదానంలో యోగాసనాలు వేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లోని కార్యక్రమాలను ప్రధాన కార్యక్రమానికి అనుసంధానం చేస్తూ ప్రజలను భాగస్వామ్యం చేయాలని అధికారులకు సూచించారు.సుందరీకరణ, మరమ్మతులు, లెవెలింగ్ పనులు వేగంగా చేపట్టాలి..కాళీమాత ఆలయం నుంచి భీమిలి డబుల్ రోడ్డు వరకు నిర్వహించే ప్రధాన వేదిక గూండా సుందరీకరణ పనులు, మరమ్మతులు చేపట్టాలని, విద్యుదీకరణ చేయాలని, రోడ్డు మధ్యలో ఇబ్బందికరంగా ఉండే చెట్ల కొమ్మలను తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రోడ్ల మధ్యలో ఉండే డివైడర్లకు, పక్కన ఉండే గోడలకు చిత్రాలతో కూడిన రంగులు వేయాలని సూచించారు. మత్స్యదర్శినికి రంగులు వేయాలని, ఆ పక్కనే పాడు పడిన భవంతిని గ్రీన్ మాటీతో కవర్ చేయాలని చెప్పారు. రోడ్లకు ఇరువైపులా ఉండే డ్రెయిన్లను శుభ్రపరచాలని, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. పార్కింగ్ ప్రాంతాల్లో విద్యుదీకరణ, టాయిలెట్లు, తాగునీరు, హెల్ప్ కౌంటర్ ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిని హోర్డింగులు, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. పవర్ సప్లై, ఇంటర్ నెట్ సదుపాయం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ముందుగానే చదును చేసుకోవాలని, మొక్కలు తొలగించాలని సూచించారు.

డీసీపీలు అజిత, మేరీ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, డీఆర్వో బీహెచ్ భవానీ శంకర్, ఆర్డీవోలు పి. శ్రీలేఖ, సంగీత్ మాధుర్, జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచం చూపు యోగాంధ్ర -2025 వైపు-యోగాలో ప్రపంచ రికార్డు దిశగా రాష్ట్రం

## -యోగాకు కేరాఫ్ గా ఆంధ్రప్రదేశ్



**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**

పంచ కర్మలను లయం చేసే ప్రక్రియ యోగా.. ఈ సనాతన సత్యాన్ని మన పూర్వీకులు క్రీ.పూ. 5,000 సంవత్సరాల నుండి అనుసరిస్తూ మనకు అందించిన వారసత్వ సంపద యోగా అన్న విషయాన్ని ప్రపంచానికి మరోసారి చాటి చెప్పడానికి ఆంధ్రప్రదేశ్ పునరంకితమవుతోంది. ప్రస్తుత బిజీ జీవితంలో మనకు మనపై నియంత్రణ కలిగి, ప్రశాంతతో, ఏకాగ్రతతో, శారీరక, మానసిక ప్రశాంతతో అందరూ యోగాను అనుసరించి ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాలనే దృఢ సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృఢ సంకల్పంతో ఉన్నారు. రాష్ట్రంలో నెలరోజులపాటు జరిగే ఈ బృహత్తర యజ్ఞంలో ప్రజలను భాగస్వామ్యులను చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రాష్ట్రంలోని మారుమూల పల్లెల్లో కూడా యోగా ను నేడు ఆచరిస్తున్నారు. ఆరోగ్య, ఆనంద ఆంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేయడానికి ప్రజలందరికీ యోగాను చేరువ చేయడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పనిచేస్తున్నారు..ఉచ్ఛ్వాస, నిశ్వాసల నియంత్రణే యోగా.. మన ఉచ్ఛ్వాస, నిశ్వాసలను నియంత్రించడం ద్వారా, మనం మన శరీరం, మనస్సు, ఆత్మ ల మధ్య నియంత్రణ సాధించగలమని యోగా తెలియజేస్తుంది. యోగా కేవలం వ్యాయామమే కాదు, అది ఒక జీవన విధానం. ఈ సత్యాన్ని గ్రహించిన ఎంతోమంది అనుభవజ్ఞులు ప్రపంచ వ్యాప్తంగా తమ అనుభవాలను యోగా ద్వారా మంచి ఆరోగ్యం, శరీర దారుఢ్యం, మానసిక ప్రశాంతత కలుగుతోందని ప్రచారం చేస్తూనే ఉన్నారు.

**రాష్ట్రానికి ప్రపంచంలో ఒక గుర్తింపు...**

ప్రభుత్వం చేపడుతున్న యోగా కార్యక్రమాల వల్ల యోగాంధ్ర గా రాష్ట్రానికి ప్రపంచంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. నెల రోజుల పాటు రాష్ట్రంలో ఉన్న దేవాలయాల్లో, బీచ్ ల్లో, పర్యాటక ప్రాంతాల్లో యోగాను పెద్ద ఎత్తున ఆచిరించే విధంగా ప్రతి రోజూ ఒక థీమ్ తో, వినూత్నంగా యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. యోగా కార్యక్రమాల్లో రాజకీయ నాయకులు, మంత్రుల భాగస్వామ్యం వల్ల యోగాతో రాష్ట్రం మొత్తం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాలు యోగా కార్యక్రమాలతో దద్దరిల్లుతున్నాయి.. ముఖ్యంగా ఆల్ ఇండియా సర్వీస్ అధికారులతోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా యోగా కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఎంతో ప్రాముఖ్యత లభిస్తుంది.

**పర్యాటక ప్రాంతాలు కళ కళ...**

రాష్ట్ర ప్రభుత్వం జూన్ 21 న జరిగే కార్యక్రమాన్ని గ్లోబల్ రికార్డు నెలకొల్పే విధంగా ఒక ఛాలెంజ్ గా తీసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రత్యేకంగా మన పర్యాటక ప్రాంతాలకు విస్తృతమైన ప్రచారం రావడంతోపాటు ఆయా ప్రాంతాలకు టూరిస్టులు కూడా అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఏర్పడ్డాయి, వసతులు ఆధునికీకరించబడ్డాయి. యోగా కార్యక్రమాల్లో దేశీయ, విదేశీ టూరిస్టులు కూడా భాగస్వామ్యం అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయి.

**యోగా సంస్కృతంలోని 'యుజ్' అనే ధాతువు నుండి...**

భారతదేశంలో వేల సంవత్సరాలుగా వర్ధిల్లుతున్న ఒక సంపూర్ణ జీవన విధానం యోగా. ఈ పదం సంస్కృతం లోని 'యుజ్' అనే ధాతువు నుండి వచ్చింది, దీని అర్థం 'కలపడం' లేదా 'ఏకం చేయడం'. ఇది శరీరం, మనస్సు, మరియు ఆత్మల ఐక్యతను సూచిస్తుంది.

**సింధు లోయ నాగరికత లో యోగా ఆనవాళ్లు...**

సింధు లోయ నాగరికత కాలం నుండి యోగా ఉన్నట్లు చారిత్రక ఆధారాలవల్ల తెలుస్తుంది. సింధు లోయ నాగరికత పురావస్తు తవ్వకాల్లో యోగా భంగిమల్లో ఉన్న బొమ్మలు, ముద్రలు లభించాయి. అంటే అప్పటికే యోగా లాంటి అభ్యాసాలు ఉన్నాయని ఆ ముద్రల వల్ల తెలుస్తుంది. యోగా కేవలం శారీరక వ్యాయామం గానే కాకుండా నేడు ప్రపంచవ్యాప్తంగా విస్తరించి, కోట్లాది మందికి ఆరోగ్యం, ప్రశాంతతను అందిస్తోంది.. వేల సంవత్సరాల నుంచి భారతదేశంలో ఉన్న ఒక ప్రాచీన జ్ఞానం. భారతీయ సంస్కృతిలో యోగాకు ప్రత్యేక స్థానం ఉంది.

**వేదాల్లో యోగా...**

యోగా ప్రస్తావన రుగ్వేదంలో కూడా కనిపిస్తుంది. వేద కాలపు ఋషులు, మునులు తమ ఆధ్యాత్మిక అన్వేషణలో భాగంగా ధ్యానం, శ్వాస నియంత్రణ (ప్రాణాయామం), మరియు ఇతర ఆధ్యాత్మిక అభ్యాసాలను ఆచరించినట్లు రుగ్వేదం పేర్కొంటుంది. ఈ ప్రాచీన పద్ధతులే ఆధునిక యోగాకు పునాది అని చెప్పవచ్చు. ఉపనిషత్తులు యోగా యొక్క తాత్విక, ఆధ్యాత్మిక అంశాలను మరింత లోతుగా వివరిస్తాయి. యోగాకు ఒక క్రమబద్ధమైన, సమగ్రమైన రూపాన్ని ఇచ్చిన ఘనత పతంజలి మహర్షికి దక్కుతుంది. ఆయన రచించిన 'యోగ సూత్రాలు' యోగాకు ప్రాథమిక గ్రంథంగా పరిగణించబడుతుంది..

**యోగాంధ్ర-2025 యజ్ఞాన్ని విజయవంతం చేద్దాం..**

'యోగాంధ్ర %-% 2025' ను ఆచిరించేలా విశ్వవ్యాప్తం చేసి ప్రపంచ ప్రజలు సుఖ, సంతోషాలతో పాటు రాష్ట్రంలో ప్రజలు మంచి ఆరోగ్య వంతులుగా తయారుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం ఒక బృహత్తర యజ్ఞాన్ని చేపట్టింది.. యోగా ద్వారా ఆరోగ్యం, ఆనందం సాధ్యమని నిరూపించడంలో 5 కోట్ల తెలుగు ప్రజలు ముందుంటారని మరోసారి నిరూపించాల్సిన బాధ్యత ఉంది. మనమంతా ఏకమై, బృహత్తర యజ్ఞాన్ని విజయవంతం చేయడం ద్వారా, ఆరోగ్యవంతమైన, సుఖమయమైన సమాజాన్ని నిర్మించడంలో మనవంతు పాత్రను పోషించినవారమై, భావితరాలకు వారసులుగా నిలుద్దాం..

# కళాత్మక సౌందర్యం.. యోగానందం- కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉంది

**- అన్ని వర్గాలకు యోగాను చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలి**
**- బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో విజయవంతంగా ఆర్టిస్ట్ థీమ్ యోగా**
**- ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:**

కళాకారులు సాంస్కృతిక వాస్తు శిల్పులు.. కళాకారులకు సమాజంలో మార్పు తెచ్చే శక్తి ఉందని, వారి కళా ప్రదర్శనలు సమాజాన్ని మెరుగైన మార్గంలో అడుగులు వేయిస్తాయని, సంపూర్ణ ఆరోగ్యానికి సోపానమైన యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసేందుకు కళాకారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

ఆయుష్‌శాఖ, ఎన్‌టీఆర్ జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో నిర్వహించిన ఆర్టిస్ట్ థీమ్ యోగా కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొని నాట్యాచార్యులు, కళాకారులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా శుక్రవారం కళాకారులతో నిర్వహించిన యోగా అభ్యసన కార్యక్రమం విజయవంతమైందని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం జూన్ 21 నాటికి సర్వ రోగ నివారిణి అయిన యోగాను రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి చేరువచేసేందుకు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

**45 నిమిషాల సరళ యోగా సర్వరోగ నివారిణి:**


కేంద్ర ప్రభుత్వ ఆయుష్ శాఖ నిపుణుల సహాయంతో రూపొందించిన 45 నిమిషాల సరళ యోగా కామన్ యోగా ప్రోటోకాల్ ద్వారా సమాజంలోని ప్రతిఒక్కరికీ యోగాను చేరువచేసేందుకు ప్రణాళిక ప్రకారం కృషిచేస్తున్నామని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డుకు యోగా స్ట్రీట్‌గా నామకరణం చేసి ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు థీమ్ యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. థీమ్ యోగాలో భాగంగా ఈ నెల 31వ తేదీన అన్నదాతలతో యోగాసనాల అభ్యసన కార్యక్రమం ఉంటుందని, రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్, ఘంటసాల వెంకటేశ్వరరావు సంగీత కళాశాల ప్రిన్సిపల్ నరసమ్మ, ఆంధ్రా ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు గోళ్ల నారాయణరావు, ప్రముఖ నాట్యాచార్యులు కళారత్న భాగవతుల వెంకట రామశర్మ, కళాక్షేత్ర నృత్య అకాడమీ హవీష చౌదరి, భక్తనారద గానసభ అధ్యక్షులు కళారత్న డా. ఆకురాతి కోదండరామయ్య, వివిధ కళా సంస్థల ప్రతినిధులు మల్లాది స్వాతి, రఘువేదం కిషోర్, అంబేద్కర్ సాంస్కృతిక సేవా సంఘం ప్రతినిధి జోషి, రుగ్వేదం సిస్టర్స్ గాయకులు పద్మశ్రీ, కృష్ణశ్రీ, లిటరరీ కల్చరల్ సర్వీస్ ప్రతినిధి బి.ఆంజనేయరాజు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, పలువురు కళాకారులు, నాట్యాచార్యులు, గాయకులు పాల్గొన్నారు.

# స్వామి వారి గిరి ప్రదక్షిణ విజయవంతం చేద్దాం ఇఒ వేంద్ర త్రినాధరావు

**జూలై నెల తొమ్మిదోవ తేదీన స్వామి వారి గిరి ప్రదక్షిణ లక్షలాది మంది భక్తుల రాక భారీగా ఏర్పాట్లు**
**కార్యనిర్వహణాధికారి వేంద్ర త్రినాధరావు ఆద్వర్యములో ఆలయ అధికారులతో సమావేశం**
**భక్తుల సౌకర్యార్థం కొండ చుట్టూ స్టాల్స్ మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు**







**ప్రజా భూమి విశాఖ ప్రతినిధి**

సింహాచలం శ్రీ వరాహలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం లో జూలై 9 వ తేదీన జరిగే గిరిప్రదక్షిణ విజయవంతం చేయాలనీ ఈవో వేంద్ర త్రినాధరావు పిలుపు నిచ్చారు స్వామివారి సింహ గిరి ప్రదక్షణకు లక్షలాది మంది భక్తుల తరలి వచ్చే అవకాశం ఉన్నందున ఈ నేపథ్యంలోనే భక్తులకు కల్పించాల్సిన సదు పాయాలకు సంబంధించి శుక్రవారం ఆలయ స్థానా చార్యులు టిపి రాజగోపాల్ ప్రధాన ఆర్చక సీతారామా చార్యులు ఆలయం అధి కారులతో కొండపైన ఆనంద నిలయంలో ఆలయ అధి కారులతో ఈఓ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఈవో మాట్లాడు తూ లక్షలాది మంది భక్తులు గిరిప్రదక్షిణకు హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాల్సిన ఉందన్నారు సింహ గిరిప్రదక్షిణ 32 కిలో మీటర్ల పొడవునా కాలి నడకన నగరమంతా జరగనున్నందున సంబంధిత అన్ని విభాగాలు ఈ ఉత్సవములో భాగ స్వాములు చేసే విధంగా లెటర్స్ వ్రాయాలని తెలుయు చేసారు ప్రధానంగా జీవీఎంసీ పోలీస్,వైద్య విభాగం తో పాటు దాతలు స్వచ్ఛంద సంస్థలు ప్రతి ఒక్కరూ తమ వంతు చేయూతను అందుచే విధముగా చర్యలు తీసు కోవాలని ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబుకు తెలియు చేశారు సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తుల కోసం కొండ చుట్టూ స్టాల్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈవో తెలిపారు వీటితో పాటు వివిధ ప్రాంతాల్లో మొబైల్ టాయి లెట్లు ఏర్పాటు చేసేందుకుపారిశుద్ధ్యానికి సంబంధించిజీవీఎంసీ సహకారం తీసు కుంటున్నామన్నారు విద్యుత్ దీపాలు మంచినీటి సదు పాయంకు సంబంధించి కూడా సంబంధిత జివిఎంసి అధికారులతో చర్చలు జరుపుతున్నామన్నారు భక్తులకు కల్పించాల్సిన మెరుగైన ఏర్పాట్లకు సంబం ధించి వివిధ డిపార్ట్మెంట్ల వారిచే ప్రత్యేక సమన్వయ సమావేశం జరుగుతుందనీ ఈఓ తెలిపారు ఈ సమా వేశంలో కొండ దిగువన తొలి పావంచ నుంచి ప్రారంభమైన గిరిప్రదక్షిణ ఉత్సవం పాత.అడవివరం, ముడసర్లోవ, హనుమంతవాక,జోడుగుల్ల పాలెం ప్రాంతాల మీదుగా సింహాచలం చేరుకుంటుందని తెలియజేశారు గిరిప్రదక్షిణ ఏర్పాట్లు కు సంబంధించిన వివరాలను పోలీస్ విభా గానికి చెందిన క్రైమ్,ట్రాఫిక్ ఎసిపి లు కంచరపాలెం, గోపాలపట్నం సిఐ లు ఇతర ఉన్నతాధికారులు, ఇతర విభాగాల అధికారులతో త్వరలోనే సమన్వయ సమా వేశం ఏర్పాటు చేసి చర్చిస్తా మని తెలిపారు ఈ సమా వేశంలో దేవస్థానం ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు డిఈఓ,ఎస్. రాధా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి సహాయ కార్య నిర్వహణ అధికారులు రమణమూర్తి,ఆనంద్ కుమార్,పిల్లా శ్రీనివాసరావు పంతం శ్రీనివాసరావు పర్య వేక్షణాధికారులు కంచి మూర్తి రాజ్యలక్ష్మి సునీల్ కుమార్, సివివి,పద్మనాభ రాజు త్రిమూర్తులు,ఏఈ తాతాజీ. బంగారు రాజు,రవిరాజు లోకేష్ తిరుపతి,పిఆర్ఓ. నాయుడు సిబ్బంది హాజ రయ్యారు.

# ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్రే లక్ష్యం..

## యోగా రిజిష్ట్రేషన్లు వేగవంతం చేయాలి.. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఆరోగ్య, ఆనంద స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆంక్షలకు అనుగుణంగా మే 21న ప్రతిష్టాత్మకంగా ప్రారంబించిన యోగాంధ్ర కార్యక్రమం జిల్లాలో ముందుకెళుతుంది. జిల్లా వ్యాప్తంగా ఇందుకు సంబంధించిన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ప్రణాళిక ప్రకారం జిల్లాలో దాదాపు 8 లక్షల మందికి యోగాను చేరువ చేసేందుకు కృషిచేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. ఇందులో భాగంగా ఇప్పటికే 4.18 లక్షల మంది తమపేర్లు రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఇప్పటికే యోగాభ్యాసకులకు శిక్షణ అందించేందుకు 6.226 మంది శిక్షకులు నమోదైయున్నారన్నారు. మండల స్థాయిలో గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో కనీసం 50 మందికి యోగాను చేరువచేసేందుకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టబడుతుంది. ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన సమాజ నిర్మాణ లక్ష్యంగా అంతర్జాతీయ యోగాదినోత్సవం జూన్ 21 వరకు జిల్లాలోని ప్రతి గ్రామ, పట్టణాల్లో యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అదే విధంగా జిల్లాస్థాయి వరకు యోగా సంబంధిత వివిధ స్థాయిల్లో వివిధ పోటీలను నిర్వహించడం జరుగుతుందని ఆమె చెప్పారు.

# కాంట్రాక్ట్ క్యారేజీ బస్సులు పైన ప్రత్యేక తనిఖీలు

ప్రజాభూమి,జంగారెడ్డిగూడెం




రాష్ట్ర రవాణా కమిషనరు ఆదేశాల మేర ప్రతి వారం కాంట్రాక్టు క్యారేజ్ బస్సులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు బృందం తెలిపింది.దీనిలో భాగముగా గురువారం రాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము వరకు కలపర్రు టోల్గేట్ వద్ద వాహన తనిఖీ అధికారులు కాంట్రాక్టు క్యారేజ్ బస్సులపై నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో 152 కేసులు నమోదు చేసి రూ. 5,01,500/- అపరాధ రుసుము మరియు పన్ను విధించినట్లు ఆయన తెలిపారు. ఏలూరు జిల్లాలోని వాహన తనిఖీ అధికారులను బృందాలుగా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. విశాఖపట్నం నుంచి విజయవాడ మరియు విజయవాడ నుంచి విశాఖపట్నం మధ్య తిరిగే కాంట్రాక్టు క్యారేజ్ బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పర్మిట్ నిబంధనలను ఉల్లంఘించిన బస్సులపై కేసులు నమోదు చేశామన్నారు. ఈ ప్రత్యేక తనిఖీల్లో ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్టీవోలు కె.ఎస్.ఎం.ఎన్.కృష్ణారావు ఎండి. మదని, వాహన తనిఖీ అధికారులు ఎస్.రంగనాయకులు, జి.ప్రసాదరావు, జి.స్వామి, వై.సురేష్ బాబు, కళ్యాణి, కృష్ణవేణి, పి.నరేంద్ర బాబు, అన్నపూర్ణ, డి.ప్రజ్ఞ పాల్గొన్నారు.

# గిరిజన నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం

ప్రజాభూమ,బుట్టాయగూడెం.




గిరిజన నిరుద్యోగులను ప్రభుత్వం మోసం చేసిందని కోట రామచంద్రపురం సర్పంచ్ ఉయికే బుజ్జి అన్నారు. ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న 16 వ రోజు రిలే నిరాహార దీక్షను బుజ్జి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాలను స్థానిక గిరిజన అభ్యర్థులతో పోస్టులను భర్తీ చేస్తానని ప్రకటించి ప్రభుత్వం మెగా డీఎస్సి ను నోటిఫికేషన్ విడుదల చేసింది, కానీ ఏజెన్సీ లో ప్రత్యేక డీఎస్సీ ఏర్పాటు చేయలేదని అన్నారు. దీనివలన గిరిజన నిరుద్యోగులకు తీవ్రమైన నష్టం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం నాటి దీక్షలో పి. రాజు,పి. ప్రతాప్ రెడ్డి, వరుణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు. ఈ రిలే నిరాహార దీక్షలకు సంఘీభావం తెలుపుతూ జడ్పిటిసి రామతులసి మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గిరిజనులకు ప్రత్యేక డీఎస్సీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక గిరిజనులతో పోస్టులను భర్తీ చేస్తానని ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే గిరిజనులకు తీవ్రమైన నష్టం కలుగుతుంది, కనుక ప్రతి గ్రామం నుండి ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ దీక్షకు కుంజా వెంకటేశ్వరరావు (అచ్చియపాలెం,సర్పంచ్), పట్ల రమేష్ కుమార్ రెడ్డి (ఆదివాసి రెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు) తదితరులు సంఘీభావం తెలిపారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్ కోర్సులు ప్రారంభం.

ప్రజాభూమి,బుట్టాయగూడెం



ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2025- 26 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ వృత్తి విద్యా కోర్సుగా కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ కోర్సు ప్రారంభిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ సంజీవిని కుసుమ తెలిపారు. కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపాల్ సంజీవిని కుసుమ విలేకరులతో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు కంప్యూటర్ విద్య పట్ల ఆసక్తి చూపిస్తుండడంతో, విద్యార్థుల ఉద్యోగ అవకాశాలు పెంచే దిశగా ఈ విద్యా సంవత్సరం నుండి వృత్తి విద్య కోర్సుగా ఇంటర్ ఒకేషనల్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ ప్రారంభిస్తున్నట్లు వివరించారు. ఈ కోర్సును పూర్తి చేసిన విద్యార్థులు ఎంసెట్ ద్వారా కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, మెకానికల్, ఐటీ తదితర ఇంజనీరింగ్ కోర్సులలో చేరవచ్చని చెప్పారు. అంతేకాకుండా బీఎస్సీ కంప్యూటర్స్, డీఎస్సీ ఎలక్ట్రానిక్స్ మొదలైన ఉన్నత విద్యలను డిగ్రీ స్థాయిలో అభ్యసించవచ్చని తెలిపారు. కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేసిన విద్యార్థులు నేరుగా జూనియర్ ప్రోగ్రామర్, కంప్యూటర్ ఆపరేటర్, కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ మొదలగు ఉద్యోగాలను పొందే అవకాశం ఉందని చెప్పారు. కళాశాలలోఇప్పటికే కంప్యూటర్ సైన్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ లో అడ్మిషన్స్ జరుగుతున్నట్లు తెలిపారు. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఈ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సంజీవిని కుసుమ కోరారు.

# జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

## జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు లేదా కొత్త కార్డులు జారీ ప్రక్రియ చేయడం గానీ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగింపు ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల గురువారం ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం మే 31 నాటికి అక్రిడిటేషన్ కార్డులు పనిచేస్తున్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు జూన్ 1, 2025 నుండి ఆగష్టు 31, 2025 వరకు ఈ పొడిగింపు సౌకర్యం వర్తిస్తుందని ఆ ప్రకటనలో సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల తెలియజేశారు.కావున మీమీ సంస్థలలో ప్రస్తుతం కొనసాగుతున్న అక్రెడిటేషన్ కలిగిన వారి వివరాలు నిర్ధారణ చేస్తూ తూర్పు గోదావరి జిల్లా - జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి, రాజమహేంద్రవరం వారికి వ్రాత పూర్వకంగా తెలియ చేయాలనీ జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి సీహెచ్ శ్రీనివాస్ తెలియ చేశారు.

# క్షయ వ్యాధి నివారణకు ప్రత్యేక చర్యలు..క్షయ రహిత సమాజమే లక్ష్యం..

**ని-క్షయ్ సంపర్క్ హెల్ప్ లైన్: 1800-11-6666(టోల్ ఫ్రీ)..**

**క్షయ వ్యాధి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



క్షయ రహిత సమాజం అందరి లక్ష్యం కావాలని, ఇందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో ఇంటెన్సిఫైడ్ టి.బి. ముక్త్ భారత్ ప్రచార కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి నిర్మూలన అవగాహన పోస్టర్లను, కరపత్రాలను కలెక్టర్ వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధి నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయన్నారు. క్షయ పోషణ అభియాన్ కింద క్షయ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా అందజేస్తారని తెలిపారు. లక్షణాలు ఉన్నవారు సమీప ఆరోగ్య కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించుకొని మందులు వాడాలని సూచించారు. ప్రధాన మంత్రి టి.బి. ముక్త్ భారత అభియాన్ ప్రోగ్రాం కింద ఎవరైనా సరే క్షయ వ్యాధిగ్రస్తులను దత్తత తీసుకొని నిక్షయ్ మిత్రగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇందుకోసం హెల్ప్ లైన్ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

# ఈనెల 31వ తేదీనే జూన్ నెల ఎన్టీఆర్ భరోసా ఫించన్లు పంపిణీ..

**2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00 కోట్లు విడుదల..**

**స్పౌస్ పెన్షన్ ల కింద మంజూరైన 2,967 పెన్షన్ల ను జూన్ 12వ తేదీ పంపిణీ..**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు




ఎన్టీఆర్ భరోసా కింద ప్రభుత్వం అందించే జూన్ నెల పింఛన్ లను ఈనెల 31నే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. జూన్ 1వ తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందన్నారు. జూన్ నెలా పింఛన్ల పంపిణీ మే, 31 వ తేదీ ఉదయం 7.00 గంటలకల్లా ప్రారంభించాలన్నారు. మే 31 వ తేదీన ఫించన్లు ఏదైనా కారణం చేత తీసుకోని వారికి జూన్ 2వతేదీన పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పింఛన్లు ముందస్తు పంపిణీ విషయాన్ని లబ్దిదారులకు వ్యక్తిగతంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా లో జూన్ నెల ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కు సంబంధించి 2,58,804 మంది ఫించన్ దారులకు రూ. 113.00కోట్ల రూపాయిలు ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. వీలైనంత వరకు ఈనెల మే 31వ తేదీనే నూరుశాతం పంపిణీ పూర్తిచేసేలా అధికారులు అందరూ చర్యలు తీసుకోవాలన్నారు.

# కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఇసుక కమిటి

## తూర్పు గోదావరి కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,



జిల్లా కలెక్టర్, తూర్పు గోదావరి వారి అధ్యక్షతన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.డి ఎల్ ఎస్ ఎ సభ్య కన్వీనర్ జిల్లాలో ఇసుక సరఫరా పాయింట్ల స్థితిని వివరించారు. 15 ఓపెన్ ఇసుక రీచ్లు, 18 ఇసుక డీ- సిల్టేషన్ సరఫరా పాయింట్లు మరియు ఫోర్ షోర్ ప్రాంతంలో, 13 ఇసుక డీ-సిల్టేషన్ సరఫరా పాయింట్లు ఫోర్ పోర్ వెలుపల ప్రాంతంలో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. 4 సెమీ మెకనైజేడ రీచ్లు తూర్పు గోదావరి జిల్లాలో అవసరాల కొరకు, 5 సెమీ మెకనైజేడ రీచ్లు ఇసుక లబ్యత లేని జిల్లాల కొరకు కేటాయించడమైనది. వర్షాకాల అవసరాల నిమిత్తం ఇసుకను స్టాక్ యార్డ్ ల వద్ద నిల్వ చేయబడింది. నిల్వ ప్రాంతం వద్ద ఇసుక కొనుగోలు కొరకు ఇసుక లభ్యత ప్రాంతం ఆధారంగా తూర్పు గోదావరి జిల్లా స్థాయి ఇసుక కమిటీ మెట్రిక్ టన్ను ఇసుక కు ధరను నిర్ణయించడమైనది.జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్, రాజమహేంద్రవరం వారు స్టాక్ యార్డుల సంబంధిత కాంట్రాక్టర్ ఏజెన్సీలు డి ఎల్ ఎస్ సి నిర్ణయించిన ఛార్జీలను అనుసరించి స్టాక్ యార్డుల వద్ద రేట్లను ప్రదర్శించాలని మరియు వినియోగదారుల నుండి ఖచ్చితంగా అదే మొత్తాన్ని వసూలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా, కాంట్రాక్టర్లు స్టాక్ యార్డుల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేయాలని మరియు వివరాలు చూపించే డిస్ప్లే బోర్డులను. అవాంచనీయ సంఘటనలను నివారించ డానికి వారు రోడ్డు భద్రతా చర్యలను నిర్వహించాలి .ఓవర్లోడింగ్, అనధికారిక రవాణా మరియు రవాణా సమయంలో ఇతర అ వా ం చ నీ య ం స ం ఘ ట న ల ను నివారించడానికి ఇసుక రవాణా మార్గాలపై కఠినమైన నిఘా ఉంచాలని పోలీసు శాఖను ఆదేశించారు. మే-2021 నుండి మే-2024 వరకు గత ప్రభుత్వ ఇసుక విధానంలో జరిగిన ఇసుక త్రవ్వకముల గూర్చి ఏపీ ఎస్ ఏ సి అండ్ సి విభాగం వైస్ చైర్మన్ గూగుల్ ఎర్త్ ప్రో డేటా ద్వారా అందుబాటులో ఉన్న హై రిజల్యూషన్ ఉపగ్రహ ఊహను ఉపయోగించి రాష్ట్రంలోని నదులు మరియు ఇసుక రీచ్ల మీదుగా అక్రమ ఇసుక తవ్వకాలపై వివరణాత్మక నివేదిక, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకు సమర్పించారు. సదరు నివేదిక పై జిల్లా స్థాయి ఇసుక కమిటీలో చర్చించి తగు చర్యలు తీసుకోవలసిందిగా కమిషనర్ %ఒ% డైరెక్టర్, గనుల శాఖ వారు కోరినందున, నివేదికలో తెలసిన అంశాలను శాఖపరమైన రికార్డులతో పరిశీలించవలసిందిగా జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ వారు ఆదేశించారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఎస్పీ డి నరసింహా కిషోర్, ఇతర సమన్వయ శాఖల అధికారులు పాల్గొన్నారు

# జిఎస్ఎల్ మెడికల్ కాలేజీలో గల మానసిక చికిత్స కేంద్రం సందర్శించిన

## తూర్పు గోదావరి జిల్లా సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశానుసారం తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్. శ్రీలక్ష్మీ రాజానగరం లోని జి. ఎస్. ఎల్ మెడికల్ కాలేజీ లో ఉన్న మనసా మానసిక చికిత్స కేంద్రాని సందర్శించారు.ఈ విభాగంలో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు మరియు ఇతర వివరాలను గురించి సదరు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మానసిక రుగ్మతల నుండి పూర్తిగా ఉపశమనం పొందిన వారిని తిరిగి వారి కుటుంబ సభ్యులతో కలిపేందుకు తగు చర్యలు తీసుకోవాలని, ఈ విషయంలో ఎలాంటి న్యాయ సహాయం అవసరమైనా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా సహకారం అందిస్తామన్నారు. మానసిక చికిత్స విభాగంలో చికిత్స పొందుతున్న వారితో మరియు వారి కుటుంబ సభ్యులు తో కార్యదర్శి మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. ఆసుపత్రి అందిస్తున్న సదుపాయాలు, వైద్యులు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కోరుకున్నచోట పునరావాసం కల్పించాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మేము కోరుకొన్న చోట పునరావాసం కాలనీ లు నిర్మాణం చేయాలని, పోలవరం నిర్వాసిత ప్రజలు సంబంధిత అధికారులను కోరారు. శుక్రవారం మండల పరిధి వడ్డిగూడెం, రాజుపేట, చింతరేవుపల్లి గ్రామాల నిర్వసితులు గోకవరం మండలం కొత్తపల్లి, సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామాల పరిధిలో పునరావాసంకు అనుకూలంగా ఉన్న స్థలాలు చూశారు. ఈ స్థలాలు మాకు అనుకూలంగా ఉన్నందున ప్రభుత్వ అధికారులు ఈ స్థలాలును పరిశీలించి పునరావాస కాలనీలు ఇవ్వాలని, ఇక్కడ వ్యవసాయ పనులు ఎక్కువగా ఉన్నందున ఉపాధి దొరుకుతుంది,



మేముకోరుకొన్న చోట పునరావాసం కల్పించండనీ అధికారులను వారు కోరారు.

# ఉపాధి శ్రామికుల సమస్యల పరిస్కారానికి,కృషి చేస్తా

ప్రజాభూమి, వి.ఆర్.పురం,



ఉపాధిహామీ పథకంలో ఉపాధి శ్రామికులకు! ఉన్న చిన్న చిన్న సమస్యల పరిస్కారానికి,కృషి చేస్తానని జనసేనపార్టీ మండల అద్యక్షులు ములకాల సాయికృష్ణ,హామీ అన్నారు. శుక్రవారం,మండలంలోని వడ్డిగూడెం,పంచాయతీలోగల వి.ఆర్.పురం గ్రామశివారులో పనిచేస్తున్న ఉపాధి శ్రామికులను జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో కలిసివారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గతవారంలో పనిచేసిన వారికి సంబంధించి సుమారు 600 పైగా మస్తర్లు జాబ్ కార్డులో ఎక్కించలేదని, ఆయన ముందు వాపోయారు.ఇది ఒకసారి కాదని రెండవసారి జరిగిందని, మా కష్టాన్ని అధికారులు దోచుకుంటున్నారని, ఉపాధి శ్రామికలు దీనంగా చెప్పారు. వారంరోజులు చేసిన పనికి, నాలుగు రోజులకే వేతనం కడుతున్నారని విన్నవించుకోవడం జరిగిందన్నారు. సమస్యపై సంబంధిత అధికారులను ఫోన్లో అడగగా!ఆ ప్రదేశానికి హాజరై టెక్నికల్ ఇష్యూ వలన డిలీట్ అయిపోవడం జరిగిందని ఏ.పీ.వో శ్రీనివాసరావు తెలియజేశారని, ఇది ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఉపాధి శ్రామికలకు ఇలాంటి టెక్నికల్ ఇష్యూస్, రావడానికిగల కారణాలు ఏమిటని ఆయన నిలదీశారు. ఉపాధి శ్రామికులు మాదృష్టికి సమస్యతీసుకురావడం వల్ల ఇది వెలుగులోకి వచ్చిందని లేకపోతే పరిస్థితిఏంటని? ప్రశ్నించడం జరిగిందిని తెలిపారు. పనిచేసే స్థలంవద్ద కనీస సదుపాయాలు లేవని, నీరు, మెడికల్ కిట్లు, నీడ కోసం టెంట్లు వంటివి ఏర్పాటు చేయాలని, అధికారులకు సూచించారు. మస్తర్ల విషయలో శ్రామికులకు న్యాయం చేయాలని, అదేవిధంగా వారికి అన్యాయం చేసే క్రమంలో ఎవరైతే అధికారులు ఉన్నారో విచారణ జరిపి వారికి తగిన చర్యలు తీసుకునేలా!శ్రామికుల తరఫున నిలుస్తామన్నారు. ఈసమస్య పై అవసరమైతే ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లేందుకు వెనుకాడనిబోమని హెచ్చరించారు. ఏ.పీ.ఓ,శ్రీనివాస్ మాట్లాడుతూ వారికి తగిన న్యాయం చేస్తామని ఈ తప్పు ఎక్కడ జరిగిందో ఎం.పి.డి.ఓకి తెలియజేసి విచారణ జరిపిస్తామని, ఇప్పటి నుండి విధులు సక్రమంగా జరిగేలా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్ వెంకటరమణ, ఫీల్డ్ అసిస్టెంట్ కు ఆదేశించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీళా రాణి, మండల కార్యదర్శి బాగుల అంజనరావు, మండల యూత్ నాయకులు ముంజపు సాయిరాం,మాచర్ల వేణు, అధికారులు, ఉపాధి శ్రామికులు తదితరులు పాల్గొన్నారు.



# రామవరం సచివాలయం అధికారులకు మెమోరాండం అందించిన సిపిఎం నాయకులు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

రామవరం గ్రామపంచాయతీ సచివాలయం ముందు సిపిఎం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో సచివాలయం అధికారులకు శుక్రవారం వివిధ సమస్యలతో కూడిన మెమోరాండంను అందించారు. ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేక డి ఎస్ ని ప్రకటించాలని, జీవో నెంబర్ 3 ని అమలు చేయాలని, ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న గిరిజనులకు 100కు 100% ఉద్యోగాలు కల్పించాలని ధర్నా చేసి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం మండలం ఎంపీపీ కారం లక్ష్మి, రామవరం గ్రామపంచాయతీ సర్పంచ్ కారం బుచ్చమ్మ, మండల కమిటీ సభ్యులు, పీసా కమిటీ సభ్యులు మాజీ సర్పంచులు రామవరం గ్రామపంచాయతీ గిరిజనులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏలేశ్వరం లో పవిత్ర మూర్తి అహల్య బాయి 300 వ జయంతి

### బి జె పి జగ్గంపేట కన్వీనర్ ప్రోగ్రాం ఇంచార్జి సాహితి వర్మ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్రాల అధ్యక్షుల ఆదేశాలతో,మనదేశంలో జన్మించిన పవిత్రమూర్తి అహల్య బాయి హెూల్కర్ 300 వ పుట్టినరోజు (జయంతి ) వేడుక కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం లో ఏలేశ్వరం పట్టణం లోని రెడ్డి లోవరాజు ఇంటి ఆవరణలో జగ్గంపేట బిజెపి కన్వీనర్, ప్రోగ్రాం ఇంచార్జ్ సాహితి వర్మ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. ముఖ్య అతిధిగా రాష్ట్ర సివిల్ సప్లైస్ డైరెక్టర్ తుమ్మల పద్మజ, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు శింగిలిదేవి సత్తిరాజు , ప్రోగ్రాం సహా ఇంచార్జ్ గూటూరి పద్మ , ఏ ఎం సి డైరెక్టర్ రెడ్డి వరలక్ష్మి, ఏలేశ్వరం పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్సులు గట్టిం వెంకట రమణ ఆర్ కృష్ణారావు శ్రీవాసరావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా రైతులకు అవగాహన

ప్రజా భూమి కిర్లంపూడి




ఆధునిక వ్యవసాయ పద్ధతులను ఉపయోగించుకొని తక్కువ పెట్టుబడులతో అధిక దిగుబడి సాధించేందుకు రైతులు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖాధికారి ఎన్.విజయ్ కుమార్ శుక్రవారం అన్నారు.వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కిర్లంపూడి వ్యవసాయ శాఖ కార్యాలయంతో పాటు ఎస్ తిమ్మాపురం, బూరుగుపూడి గ్రామాలలో ఖరీఫ్ సీజన్ పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారిణి జోకా అమృత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు సన్న రకాల పంటలతో పాటు మెరక వ్యవసాయంలో అపరాలు,చిరుధాన్యాల వంటి పంటలపై దృష్టి సారించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు ఆయా పంటలపై,నానో డిఎపి ఉపయోగాలు,మరియు మట్టి పరిక్షలు సెంద్రియా కార్బనంపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు,డిడిఏ హరి,పెద్దాపురం ఎడిఏ దైవ కుమార్,ఎఫ్ టి సి ఏవో సంజీవ్,కెవికే సైంటిస్టులు ఎల్. కె. ప్రసాద్,శ్యామల,మురళీధర్, వెటర్నరీ డాక్టర్ వెటర్నరీ డాక్టర్ నాగేశ్వరరెడ్డి,అధిక సంఖ్యలో రైతులుపాల్గొన్నారు.

## శ్రీ సత్యసాయి శత జయంతి వేడుకల్లో భాగంగా ప్రచార రధంతో ఊరేగింపు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు,



ప్రత్తిపాడు నియోజకవర్గంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలలో భాగంగా గ్రామ పురవీధుల్లో సత్యసాయి భక్తుల ఆధ్వర్యంలో ప్రచార రథంతో ఊరేగింపు నిర్వహించారు. కాకినాడ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ ప్రచార రథం తుని నుడి బయలుదేరి మధ్యాహ్నం 12 గంటలకు ధర్మవరం మీదుగా ప్రత్తిపాడు చేరుకుంది.డోలు సన్నాయి నడుమ సత్య సాయి భక్తుల భజనలతో ఈ యాత్రను కొనసాగించారు.ఈ సందర్భగా వారు మట్లాడుతూ సత్యసాయి శత జయంతి సందర్భంగా సత్య సాయి ప్రేమ ప్రవాహిని కాకినాడ జిల్లా వ్యాప్తంగా నాలుగు రోజుల నిర్వహించడం జరుగుతుందని,లవ్ అండ్ సర్వ్ ఆల్ అనే నినాదంతో స్వామి వారి ప్రేమతత్వాన్ని అందరికీ తెలియపరుస్తూ గ్రామాల్లో ఈ యాత్ర చేపట్టటం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో సత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

## జగ్గంపేటకు చేరుకున్న పుట్టపర్తి సత్యసాయిబాబా వారి ప్రచార రథం

ప్రజా భూమి జగ్గంపేట



పుట్టపర్తి ప్రశాంతి నిలయం నుండి భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి ప్రచార రథం సత్యసాయి బాబా వారి ప్రవచనాలు అయినటువంటి సత్యం, అహింస, సనాతన ధర్మాలను పాటిస్తూ ఈశ్వర నామం చేస్తూ ప్రతి ఒక్కరూ జీవించాలని ప్రబోధిస్తూ ఆంధ్ర రాష్ట్రం అంతా పర్యటిస్తూ జగ్గంపేట సత్యసాయిబాబా ఆలయం వద్దకు చేరుకుంది. జగ్గంపేట కన్వీనర్ వెంట్రాప్రగడ రమేష్ దంపతులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, సత్య సాయి బాబా భక్తులు, చిన్నారులు గ్రామంలో నగర సంకీర్తన నిర్వహించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రచార రధాన్ని జగ్గంపేట పట్టణమంతా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త ప్రసాద్, తుమ్మలపల్లి జోగేంద్రనాథ్, కే శ్రీను, కోర్ర సూరిబాబు, లక్కాకుల శ్రీను, జాజుల అచ్యుత్, బందారు అచ్యుత్, కాది రత్నం, వెంటా ప్రగడ గీతాంజలి, గోగుల శైలజ, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిడిపిఓ పూర్ణిమ

ప్రజా భూమి జగ్గంపేట



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కలుగు తుందని పూర్ణిమ తెలిపారు.జగ్గంపేటలో శుక్రవారం ఉదయం సిడిపిఓ పూర్ణిమ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎంపీడీవో చంద్రశేఖర్ తో కలిసి స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు, సచివాలయ సిబ్బందికి యోగ పై శిక్షణ ఇచ్చారు.అనంతరం జగ్గంపేట ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి కాకినాడ మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించి, సెంటర్లో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగాతో జీవన శైలిలో మార్పులు చోటుచేసుకుని, మనసుకు ప్రశాంతత కలుగుతుందన్నారు.

జూన్ 21 న యోగ దినోత్సవం సందర్బంగా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పించేందుకు నెల రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా విస్తృత ప్రచారంనిర్వహిస్తున్నామన్నారు.అధికారులు, విద్యార్థులు చదువు ఉద్యోగంతో పాటు యోగాసాధన కూడా తప్పనిసరిగా ఆచరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి భాస్కరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు హెల్పర్లు పాల్గొన్నారు..

## శంఖవరంలో సృహ కోల్పోయిన అంగన్వాడీ కార్యకర్త ఎం పద్మ

ప్రజా భూమి శంకవరం



శంఖవరం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎదుట అంగన్వాడి కార్యకర్త నిరాహార దీక్షలో భాగంగా నిరాహార దీక్ష చేపడుతున్న ఎం పద్మ అంగన్వాడి కార్యకర్త నిరాహార దీక్షలో స్పృహ తప్పి పడిపోవడంతో అంబులెన్స్ ద్వారా రౌతులపూడి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. వివరాలు తెలియాల్సి ఉంది.

## శారీరక మానసిక ఆధ్యాత్మిక ఆరోగ్యం కోసం యోగ చేయండి..

**ఏలేశ్వరం ఎం పి పి గొల్లపల్లి నరసింహ మూర్తి. (బుజ్జి )**
**యోగంధ్ర భారీ ర్యాలీ**

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం





ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కేవి సూర్యనారాయణ అధ్యక్షతన నిర్వహించిన యోగాంధ్ర శిక్షణ ముగింపు కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి (బుజ్జి) శుక్రవారం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యాన్ని అందిస్తుందని అన్నారు. అలాగే మనసుని ప్రశాంతత కలుగజేస్తుందని అన్నారు. అనంతరం యోగాంధ్ర– 2025 ప్రచారంలో పాల్గొని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీగా ముందుకు సాగుతూ ప్రజలకు యోగా పై అవగాహన కల్పించి ప్రతి ఒక్కరిచే యోగాంధ్ర దిశగా పయనించాలని ఎంపిపి తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ప్రధాన రహదారిపై మానవహారంగా ఏర్పడి యోగాసనాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ కుసరాజు, మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి, ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల పరిధిలోని సచివాలయ ఉద్యోగులు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టీ డి పి మహానాడు లో పాల్గొని విజయవంతం చేసిన నియోజకవర్గ టిడిపి శ్రేణుల అందరికి కృతజ్ఞతలు

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



తెలుగుదేశం పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా కడపలో మూడు రోజులపాటు నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో నా ఆహ్వానం మేరకు నియోజకవర్గ నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చి మహానాడు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన నియోజవర్గ టిడిపి శ్రేణులు అందరికీ పేరుపేరునా నా ధన్యవాదములు. మన పార్టీ సభ్యుల కుటుంబ పండగ అయిన మహానాడును పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈసారి కడపలో వైభవంగా నిర్వహించడం జరిగింది. మన నియోజకవర్గానికి అత్యంత దూరంలో ఉన్న కడపకు నాతో పాటు తరలి వచ్చి మూడు రోజులు మహానాడు లో పాల్గొని. సభ విజయవంతంలో భాగస్వాములైన నా నియోజకవర్గ టిడిపి శ్రేణులు అందరికీ ధన్యవాదములు తెలియజేస్తున్నాను. మహానాడు వేదికగా మన నియోజకవర్గ సమస్యలను తీర్మానాల రూపంలో ముఖ్యమంత్రి , మన పార్టీ జాతీయ అధ్యక్షులు అయిన నారా చంద్రబాబు నాయుడు కి తెలియజేయడం జరిగింది. సభను విజయవంతంగా నిర్వహించిన నా సహచర ఎమ్మెల్యే , మిత్రురాలు అయిన రెడ్డప్ప మాధవి రెడ్డికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ మహానాడులో పార్టీ జాతీయ అధ్యక్షులు వారు కార్యకర్తలే పార్టీకి ప్రాణం అని, వారిని కాపాడుకోవడమే ప్రధాన ధ్యేయమని ప్రకటించడం అత్యంత సంతోషకరం. కార్యకర్తల అభివృద్ధికి , సంక్షేమానికి పార్టీ కట్టుబడి ఉందని ప్రకటించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు అందరి తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం

**ప్రారంభించిన రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరావు**

**దాత కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి కుమారుడు కీర్తిశేషులు కొత్త వీర్రాజుజ్ఞాపకార్థం కొత్త కొండ బాబు మజ్జిగ పంపిణీ**

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక కాకినాడ రోడ్ లోని బాలాజీ జ్యువెలర్స్ ఎదురుగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రతి రోజు బాటసారిలకు, వాహన శోధకులకు ప్రజలకు ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం 76 రోజులుగా నిర్వహిస్తున్నారు. ఈరోజు కీర్తిశేషులు కొత్త నారాయణమూర్తి కుమారుడు కొత్త వీర్రాజు గారి జ్ఞాపకార్థం వారి సోదరుడు కొత్త కొండబాబు ఆర్థిక సహాయంతో 76వ రోజు శుక్రవారం ఉదయం 11 గంటలకు రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు(కొండబాబు) ముఖ్యఅతిథిగా హాజరై మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవికాలంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నామని . ఎవరైనా వాళ్ళ పెళ్లిరోజు లేదా పుట్టినరోజు జరుపుకుంటే ఆరోజు మజ్జిగ పంపిణీ నిర్వహించాలనుకునేవారు వాసవి క్లబ్ వారిని సంప్రదించి ప్రజల దాహార్తిని తీర్చాలని కొండబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వాసవి గవర్నర్ మానేపల్లి బంగారాజు, , పొట్టి వీర్రాజు, మానేపల్లి రామానుజ, మాతం శెట్టి నారాయణ, నిట్టల శ్రీనివాస్ కుమార్, కొత్త నాగ పండు ఉద్దగిరి కామేష్, కాకి ఆనంద్, కాకి విజయ్ కుమార్ జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం సభ్యులు,వాసవి , వాసవి వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లాలో పరిశ్రమలు ఎగుమతులు ప్రోత్సహ కమిటీ సమావేశం

### కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





కలెక్టరేట్ లో 19 వ జిల్లా పరిశ్రమల, ఎగుమతుల ప్రోత్సాహక కమిటి సమావేశం శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతులు ప్రొత్సహక కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ వారి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ప్రభుత్వ ఉత్తర్వులు.75 ను అనుసరించి జిల్లాలో ఉన్న 92,980 విద్యుత్ కనెక్షన్ లను. సర్వేచేసి సూక్ష్మ, చిన్న, మధ్యతరహా, ఎంటర్ ప్రైజెస్ వివరాలను సేకరించే కార్యక్రమం. జరుగుచున్నదన్నారు. వాటిలో ఇప్పటి వరకు 92336. ఎంటర్ ప్రైజెస్ వివరాలను సచివాలయ ఉద్యోగులు నమోదు చేసినారన్నారు. మన జిల్లాలో రూ.2150 కోట్ల పెట్టుబడితో 3300 మందికి ప్రత్యక్షంగాను, పరోక్షంగాను ఉపాధి కల్పించే లక్ష్యంతో ఏర్పాటు చేయబోయే భారీ పరిశ్రమలఏర్పాటు ప్రగతి ని కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో క్లస్టర్ అభివృద్ధి పథకం అనుసరించి, ఏర్పాటు చేయబోయే క్లస్టర్ల ఏర్పాటు ప్రగతి ని విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.గత సమావేశ కాలం నుండి నేటి వరకు సింగల్ డెస్క్ పోర్టల్ నందు వివిధ శాఖల నుండి అనుమతుల కోసం సమర్పించిన 219 దరఖాస్తుల స్థితిని ఈ సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల అభివృద్ధి పాలసీ అనుసరించి 37 పరిశ్రమల కు చెందిన రూ. 67,65,637/- వివిధ రాయితీ దరఖాస్తులను పరిశీలించి మంజూరు చేసినారు. ఈ సమావేశానికి వివిధ శాఖల జిల్లా అధికారులతో పాటు, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు పరిశ్రమల ప్రోత్సాహక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిశ్రమల అధికారి శ్రీవాణిధర్ రామన్ ఈ సమావేశంలో చర్చించవలసిన అంశాలను కమిటీ సభ్యులకు వివరించారు. తొలుత 18 వ సమా వేశపు అంశాలపై తీసుకున్న చర్యలపై సమావేశం లో సమీక్షించారు

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్, ఎస్. చిన్న రాముడు, డిఆర్ఓ, టి సీతా రామమూర్తి, ఆర్డీవోలు, ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, జిల్లా పరిశ్రమల అధికారి, వణి ధర్ రామన్ , డిటిఓ, ఆర్. సురేష్, జెడి మత్స్య శాఖ టి. నిర్మలా కుమారి , జిల్లా ఎక్స్పోర్ట్ ప్రమో షన్ కమిటీ మెంబర్ ఎన్ వెంక ట్రావు, ఎం ఎస్ ఎం బి అడ్వై జర్, ఏపీ సెరమిక్ అసో సియే షన్ ప్రెసిడెంట్, ఏ జార్జ్ బాబు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

## క్రికెట్ బెట్టింగ్ కార్యకలాపాలపై విశాఖ సిటీ పోలీస్ ఉక్కుపాదం"

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



వేరు వేరు నేర సంఖ్యలో మరో ముగ్గురు క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న బూక్కీలని అరెస్ట్ చేసిన విశాఖపట్నం సిటీ పోలీసుక్రికెట్ బూక్కీల ఏరువేతలో భాగంగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఐ.పీ.ఎస్. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ గారి ఆధ్వర్యంలో గాజువాకకు చెందిన ఒక బాధితుడు ఇచ్చిన రిపోర్ట్ ఆధారంగా క్రికెట్ బెట్టింగ్ ఊబిలో దింపి దానిద్వారా అమాయకులైన ప్రజల దగ్గర నుంచి డబ్బులు దండుకొని వారికి మాయ మాటలు చెప్పి తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వస్తాయని ఆశ చూపించి వాళ్ళ దగ్గర ఉన్న డబ్బు అంత కాళీ చేసి క్రికెట్ బెట్టింగ్లకి అలవాటు చేస్తున్న విజయనగరం కు చెందిన ముఠాలోని ఇద్దరు క్రికెట్ బూక్కీలని ఇదివరకే అరెస్టు చేసిన విషయం తెలిసినదే! అయితే ఈ కేసులో ప్రధాన నేరస్తుడు కోసం గాలించుగా వీరికి సహకరిస్తున్న మరో ఇద్దరు బుక్కీల అయినటువంటి విజయనగరం జిల్లా చీపురుపల్లి మండలం ఇప్పవలసకు చెందిన పెనుమజ్జి శ్రీనివాసరావు (45) మరియు విజయనగరం జిల్లా గరివిడి మండలం రేగటి అగ్రహారం కి చెందిన మోదుల అరవింద్(26) అనే వ్యక్తులు www.national999.com అనే వెబ్ సైట్ ద్వారా క్రికెట్ బెట్టింగ్ నిర్వహించేవారు, వీరిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగింది. వీరుమరో కేసులో నేరసంఖ్య 90/2025 ప్రధాన ముద్దాయి అయినటువంటి రాయిపోడు పాలెం విలేజ్, రాంబిల్లి మండలం అనకాపల్లి జిల్లాకు చెందిన ఆడాది సురేష్ (34) క్రికెట్ బెట్టింగ్ యాప్స్ అయినటువంటి జి ఓ పి ఐ ఎన్ కింగ్ ఎక్స్చేంజ్ అనే యాప్ ల ద్వారా అమాయక ప్రజలతో క్రికెట్ బెట్టింగ్ మత్తులో దించివాడు, సాంకేతిక సహాయంతో క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న క్రికెట్ బూక్కీలని చాకచక్యంగా పట్టుకొని రిమాండ్ కి తరలించడం జరిగింది.ఈ ముద్దాయిల ద్వారా మరి కొంత మంది బెట్టింగ్ నిర్వహిస్తున్న బూకీ ల గురుంచి సమాచారం వెలుగులోకి వచ్చింది, వారిని మరియు బెట్టింగ్ ఆడుతున్నటువంటి జూదగాలను ప్రత్యేక బృందాల ద్వారా పట్టుకుని అరెస్టు చేస్తామని పత్రిక ప్రకటన ద్వారా తెలియచేస్తున్నాము.హెచ్చరిక:ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ బెట్టింగ్లలో మీకు తక్కువ డబ్బుల పెట్టుబడికి ఎక్కువలాభాలు వస్తాయని ప్రజలకు ఆశ చూపించి లక్షల రూపాయలు కొల్లగొట్టడం జరుగుతుంది. అందువలన ప్రజలెవరు కూడా బెట్టింగ్ గేమ్స్ జోలికి వెళ్ళకుండా ఉండాలని మనవి మరియు ఎవరైనా ఆన్లైన్ లేదా ఆఫ్లైన్ బెట్టింగ్ నిర్వహించిన, నిర్వహిస్తున్న వారికి సహకరించిన, లేదా మీరు బెట్టింగ్ లో పాల్గున్న మీ పై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాము. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ www.cyber-crime.gov.in, లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా శ్రీ కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 వారికి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

ప్రజాభూమి


## శనగల గూడూరులో వికసిత కృషి సంకల్ప అభియాన్.

ప్రజాభూమి, పుట్లూరు



పుట్లూరు మండలంలోని శనగల గూడూరు, పుట్లూరు గ్రామాలలో శుక్రవారం ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని శనగలగూడూరు మరియు పుట్లూరు గ్రామాలలో చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా డా. సుబ్రహ్మణ్యం ప్రధాన శాస్త్రవేత్త ఉద్యానవనం వారు చీని,నిమ్మ,దానిమ్మ మరియు అరటి పంటల యాజమాన్యం, వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ గురించి తెలిపారు. డా. రాజన్న సీనియర్ శాస్త్రవేత్త, ఐ ఐ జి ఆర్ రేకులకుంట వారు వేరుశనగ, పప్పుశనగ, కంది తదితర పంటలలో వచ్చే చీడ పీడలు, వాటి సస్యరక్షణ గురించి రైతులకు తెలియజేశారు. బి. చందన కె .వి. కె. రెడ్డిపల్లి వారు అందిస్తున్న సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. కాత్యాయిని మండల వ్యవసాయ అధికారిని భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని రైతులకు సూచించారు. అలాగే ఫార్మర్ రిజిస్ట్రేషన్ ఇంకా ఎవరైనా పెండింగ్ ఉంటే త్వరగా చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా.సుబ్రహ్మణ్యం , డా.రాజన్న , ఎస్ ఎం ఎస్ చందన ,ఆత్మ ఏటీఎం హిమబిందు , ఎంఏఓ కాత్యాయిని , ఏఈఓ హరి మరియు రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## యోగా తో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి

ప్రజా భూమి బ్యూరో, అనంతపురం



నిత్యం యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని డిఎం అండ్ హెచ్ ఓ డా.ఈ బి దేవి తెలిపారు. శుక్రవారం ఉదయం అనంతపురం నగరము హౌసింగ్ బోర్డు లోని అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డి యం హెచ్ ఓ, హౌసింగ్ పిడి శైలజ, ఆయుష్ అధికారులు డా.రామ్ కుమార్, డా.భాస్కర్, డా. లాల్యా నాయక్, యోగా గురువులు కృష్ణవేణి, గురు రాజా, డెమో త్యాగరాజ్ , డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, వైద్య, హౌసింగ్ శాఖల అధికారులు, పతాంజలి సంస్థ రవి కుమార్ , వారి సిబ్బంది, వివేకానంద సంస్థ రాజశేఖర్ రెడ్డి , బ్రహ్మకుమారీ శారద, హౌసింగ్ బోర్డు ప్రజలు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా డి యం హెచ్ ఓ మాట్లాడుతూ నగర ప్రజలు అందరూ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలందరూ యోగ చేయడం వల్ల ఎంతటి రోగాలనైనా మన శరీరం తట్టుకుంటుందని, మనమందరం ఆరోగ్యంగా ఉండి మన కుటుంబాన్ని పోషించుకోగల మనో ధైర్యం, సంకల్పం ఇలాంటి యోగాతోనే సాధ్యమవుతుందన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ఉదయం గంట సేపు మన శరీరాన్ని యోగ వైపు మరలించాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ఆదేశాలు ఇచ్చిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ కి డా. ఈ బి దేవి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ బోర్డ్ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన యువరైతును ప్రభుత్వం ఆదుకోవాలి

### ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు.

ప్రజాభూమి, పుట్లూరు.



విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందిన యువ రైతు టి.రాజ కుళ్లాయప్ప కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీటి రామాంజనేయులు ప్రభుత్వాన్ని కోరడం జరిగినదిఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్లూరు మండలంలో ని సాలవేముల గ్రామంలో గురువారం సాయంత్రం తన సొంత పొలంలో వ్యవసాయ పనులు చేస్తూ విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినటువంటి టి రాజకుల్లాయప్ప మృత దేహాన్ని సందర్శించి నివాళులర్పించడం జరిగినది టి.రాజకుళ్ళాయప్ప కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇచ్చి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ప్రభుత్వాన్ని కోరడం జరిగినది అదేవిధంగా వ్యవసాయ పొలాల దగ్గర రైతులు వ్యవసాయ పనులు చేస్తున్నప్పుడు విద్యుత్ ఘాతానికి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకునే విధంగా ట్రాన్స్కో అధికారులు తెలియజేయాలని అవగాహన సదస్సు లాంటిది గ్రామాలలో నిర్వహించి రైతులకు తెలియపరచాలని విద్యుత్ సమస్యలు ఏవైనా సంభవిస్తే వెంటనే ట్రాన్స్కో అధికారులు కూడా సకాలంలో స్పందించి రైతులకు సహాయ సహకారాలు అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తరపున ప్రభుత్వాన్ని కోరడం జరిగినది. ఈకార్యక్రమంలో రైతు సంఘం పుట్లూరు మండల గౌరవ అధ్యక్షులు బి.చిన్నకృష్ణుడుయాదవ్, రైతులు శ్రీనివాస్ లు, సూర్యనారాయణ రెడ్డి, ఆంజనేయలు, కుళ్ళాయిరెడ్డి, నారాయణ స్వామి, తదితరులు పాల్గొనడం జరిగినది.

## అభయాంజనేయ విగ్రహ ఏర్పాటుకు రూ.2 లక్షల వితరణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయ సమీపంలో ఏర్పాటు చేయనున్న అభయ ఆంజనేయ స్వామి 45 అడుగుల ఏకశిలా విగ్రహం నిర్మాణం కోసం వాల్మీకి సంఘం గౌరవాధ్యక్షులు ఆదినారాయణ శుక్రవారం రూ.2 లక్షల వితరణ అందజేశారు. భారీ విగ్రహ ఏర్పాటు కోసం ఆదినారాయణ కుటుంబం స్వచ్ఛందంగా వితరణ అందచేయడం పట్ల ఆంజనేయ స్వామి కృపా కటాక్షం ఉండాలని ట్రస్ట్ చైర్మన్ వైసీ చంద్రశేఖర్ వైస్ చైర్మన్ రాయల్ గోపాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఆదినారాయణను శాశ్వత సేవ ట్రస్ట్ మెంబర్ సేవలు అందించాలని ట్రస్ట్ ప్రతినిధులు కోరారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం -ముగ్గురు అరెస్ట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం సేవామందిరం సమీపంలో ముగ్గురు అరెస్ట్ చేసి వారి నుండి కర్ణాటక మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. సీఐ తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కర్ణాటక మద్యం రవాణా అవుతున్నట్లు అందిన సమాచారం మేరకు తమ సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కర్ణాటక మద్యం రవాణా చేస్తున్న నాగప్ప, హనుమంతరావు, పల్లవిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి కర్ణాటక రాష్ట్ర 108 హైవార్డ్స్ విస్కీ ప్యాకెట్స్ స్వాధీనం చేసుకుని రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. అలాగే కర్ణాటక రాష్ట్ర మద్యం అక్రమ రవాణా చేస్తూ ఇప్పటికే కేసులు నమోదైన 16 మంది పాత ముద్దాయిల మీద ఒక్క సంవత్సరం కాలానికి ఒక్కొక్కరి నుండి రూ. లక్ష పూచికత్తు మీద బైండోవర్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నట్లు సిఐ వివరించారు.

## జాడ లేని ఆహార సలహా సంఘాలు -పౌరసరఫరాల్లో పెరుగుతున్న అక్రమాలు

### -యధేచ్ఛగా కల్తీ విక్రయాలు
### -కొరవడిన అధికారుల పర్యవేక్షణ

ప్రజాభూమి, హిందూపురం టౌన్




తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ సక్రమంగా అందించడంతో పాటు ఎక్కడా అక్రమాలు జరగరాదనే ఉద్దేశంతో ప్రభుత్వం ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసింది. ఈ సంఘాలు ప్రతినెలా రేషన్ పంపిణీని పర్యవేక్షించాలి. అలాగే సమావేశాలు నిర్వహించి సలహాలు, సూచనలు చేయాల్సి ఉంది. ప్రభుత్వాలు మారినా, అధికారులు మారినా ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేయలేదు. దీంతో రేషన్ పంపిణీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారినట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో మార్కెట్ లో సరుకుల తూకాల్లో తేడాలు, హోటళ్లలో ఆహార పదార్థాల కల్తీ, చౌక ధరల దుకాణాల్లో సక్రమంగా కార్డుదారులకు అందని బియ్యం. ఇలా అనేక రూపాల్లో వినియోగదారులు మోసపోతున్నారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి అక్రమాలను అరికట్టేందుకు ఆహార సలహా సంఘాల దాడులు మచ్చుకైనా కనిపించడం లేదు. దీంతో ప్రజాపంపిణీ వ్యవస్థ పై రోజు రోజుకు ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుంది.

### ఆహార సలహా సంఘం పనితీరు అలా...

ఆహార సలహా సంఘానికి చైర్మన్ గా మండల తహసీల్దార్ వ్యవహరిస్తారు. సభ్యులుగా ఎంపిపి, జడ్పీటిసి సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వినియోగదారుల సంఘాలు, వివిధ పార్టీల ప్రతినిధులు ఉంటారు. ఆహార సలహా సంఘం ప్రతి మూడు నెలలకోకసారి సమావేశమై ధరల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోని అమలు చేయాలి. అయితే అధికారులు వట్టించుకోకుండా ఆహార సలహా సంఘాలను నిర్వీర్యం చేశారు.

### రేషన్ సరుకుల్లోనూ కోత...

గతంలో రేషన్ షాపుల్లో తెల్ల కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి బియ్యంతో పాటు కందిపప్పు, గోధుమలు, కారంపుడి, అయిల్, ఉప్పు, చింతపండు, కిరోసిన్, చక్కెర తదితర వస్తువులు కార్డు దారులకు పంపిణీ చేసే వారు. గత ప్రభుత్వం చక్కెర, బ్యాగ్ మాత్రమే అందించింది. అందించే సరుకులు సైతం తూకాల్లో మోసాలు జరిగాయి. ప్రస్తుత ప్రభుత్వం సైతం పౌరసరఫరాల శాఖను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నట్లు అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో గత ప్రభుత్వంతో పోలిస్తే టిడిపి ప్రభుత్వంలో సైతం చౌక దుకణాల నుంచి పూర్తిస్థాయిలో కార్డు దారులకు రేషన్ సరుకులు అందడం లేదు. రేషన్ సరుకుల పంపిణీలో కార్డుదారుల ఇబ్బందులను ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదించాల్సిన ఆహార సలహా సంఘాల జాడ లేకపోవడం పై ప్రజలు నుండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆహార సలహా సంఘాలను ఏర్పాటు చేసి అని సక్రమంగా పనిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత వుంది.

### అధిక ధరలకు విక్రయాలు....

పలువురు వ్యాపారులు నిత్యావసర వస్తువులను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలను గాలికి వదిలేసి నాసిరకం సరుకులు అంటగడుతున్నారన్న ఆరోపణలు ప్రజలలో వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా గోదాముల ద్వారా రేషన్ షాపులకు సరఫరా అవుతున్న సరుకులలో తరుగులు వున్నాయని, రేషన్ డీలర్లు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు వాపోతున్నారు. వీటి నియంత్రణకు జిల్లాలో ఎక్కడా ఆహార సలహా సంఘం కానరావడం లేదని ప్రజలు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

### రేషన్ షాపులలో డీలర్ల చేతివాటం

పట్టణం, మండల వ్యాప్తంగా కొన్ని రేషన్ షాపుల డీలర్లు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రభుత్వం బియ్యం అప్పుడప్పుడు చక్కెర, కంది బేడలు మాత్రమే కార్డుదారులకు అందిస్తున్నది. కొంత మంది డీలర్లు డబ్బాలు, సంచులు పెట్టి తూకం వేస్తున్నారు. దీంతో ఒక తూకానికి రెండు కేజీల వరకు తక్కువగా వస్తున్నాయని కార్డుదారులు వాపోతున్నారు. వీటిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు మాత్రం చేపట్టలేదు.

### వ్యవస్థ సక్రమంగా లేదు

ప్రతి మూడు నెలలకోసారి ఆహార సలహా సంఘం సమావేశాలు నిర్వహించడం వల్ల రేషన్ పంపిణీ వ్యవస్థలో అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయవచ్చు. కార్డుదారునికి సరుకులు సక్రమంగా అందుతాయి. రెవెన్యూ అధికారులు నెలవారీ రేషన్ దుకాణాల తనిఖీలు, సమావేశాల నిర్వహణ లేనందున వ్యవస్థ సక్రమంగా లేదు.

### సమావేశం నిర్వహిస్తాం- వెంకటేష్, తహసీల్దార్



మండల స్థాయి ఆహార సలహా కమిటీ ఏర్పాటు చేసి సమావేశాన్ని నిర్వహిస్తాం. దీనిపై సివిల్ సప్లైయి డిప్యూటి తహసీల్దార్ తో చర్చించి, సమావేశాన్ని ఏర్పాటు చేసి, అధిక ధరలతో పాటు కల్తీ ఆహారం, ఇతర ఆహార సమస్యలపై చర్చించి, నివేదికను జిల్లా కలెక్టర్ కు పంపి తగిన చర్యలు తీసుకొంటాం.

## మూతపడ్డ మున్సిపల్ పాఠశాలలను పునఃప్రారంభించాలి

### -మున్సిపల్ చైర్మన్ కు విన్నవించిన ఎంటీఎఫ్ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రోజురోజుకు పట్టణీకరణ పెరగడం,పల్లెటూర్ల నుంచి వలసలు పెరగడం వల్ల పట్టణ జనాభా అధికమవుతోందని, పట్టణంలోనికి పేద ,బడుగు బలహీనవర్గాలు పొట్టకూటి కోసం వలసలు వచ్చి స్థిరపడుతున్నారని, ఇలాంటి పేద పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పడానికి మున్సిపల్ పాఠశాలలు అగ్రస్థానంలో నిలుస్తున్నాయని మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు పేర్కొన్నారు. స్వాతంత్రానికి పూర్వం నుండి మున్సిపల్ పాఠశాలలు ఉనికిలో ఉన్నాయని, అయితే అప్పట్లో స్థాపించిన పాఠశాలలే నేటికీ కూడా కొనసాగుతున్నాయని తెలిపారు. కొత్తగా పాఠశాలలను స్థాపించడం లేదని, పైగా ఉన్న పాఠశాలలను కూడా మూత వేయడం జరిగిందని, హిందూపురం పట్టణంలో మూతపడ్డ స్వామి వివేకానంద మున్సిపల్ పాఠశాలను మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ చొరవతో మున్సిపల్ యాజమాన్యం కొట్నూరు ఇందిరమ్మ కాలనీలో 2019 వ సంవత్సరంలో ప్రారంభించారని, ప్రస్తుతం ఆ పాఠశాల విద్యార్థులతో కిటకిటలాడుతూ మోడల్ ప్రాథమిక స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు. అదే విధంగా పట్టణంలో మూతపడ్డ ఈ.సి. గర్ల్స్, బాబు రాజేంద్రప్రసాద్ మున్సిపల్ పాఠశాలను రాబోవు 2025-26 విద్యాసంవత్సరం లో పట్టణ శివారు ప్రాంతాల్లో పునఃప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలని శుక్రవారం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ కు ఏపీ ఎమ్ టి ఎఫ్ సంఘం సంఘము పక్షాన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం టి ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సిద్ధగిరి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్, జనార్దన్, హరిప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ఉపాధ్యక్షులు మల్లిఖర్జున రెడ్డి, బాలనారాయణ స్వామి, కేశవరెడ్డి, రామాంజనేయులు, మురళీ కృష్ణ, సురేంద్ర నాయుడు తదితరుల పాల్గొన్నారు.

## శ్రీకంఠపురంలో అభివృద్ధి పనులు ప్రారంభం

### -రూ. 39.50 లక్షలతో రక్షణ గోడ, సీ.సీ. రోడ్డు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణఆదేశాల మేరకు పట్టణంలోని శ్రీకంఠపురం బ్రిడ్జి దగ్గర నూతన రక్షణ గోడ,సీ.సీ. రోడ్డును నిర్మించగా శుక్రవారం మున్సిపల్ మునిసిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, శ్రీకంఠపురం దగ్గర జాతీయ రహదారి నిర్మించడం వలన ఆ ప్రాంతం అంతా తగ్గుదలకు గురైందన్నారు. దీంతో చెరువు నీళ్ళు ఇళ్లల్లోకి వచ్చి ప్రజలు ఇబ్బంది పడుతుండటంతో ప్రజల శ్రేయస్సు కోసం మునిసిపల్ సాధారణ నిధుల నుండి రూ.39.50 లక్షలతో నూతన రక్షణ గోడ, సీ.సీ. రోడ్డు నిర్మించడం జరిగిందన్నారు. దీనివల్ల ఇకపై చెరువు నీళ్ల వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండదని, రాబోవు మూడు నెలల్లో శ్రీకంఠపురంలో క్రొత్త సీ.సీ. రోడ్లు, కాలువలు నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గిరీష్ కుమార్, దుర్గా మంజుల, అంజలి రెడ్డి, టీడీపీ నాయకులు ప్రెస్ వెంకటేష్, దుర్గా నవీన్, కదిరప్ప, తిమ్మయ్య, చెరువు వెంకటేష్, గంగాధర్, లింగప్ప, బీజేపీ నాయకులు ఆదర్శ్, ఉదయ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ పేరిట అవార్డు ప్రదానం హర్షణీయం-బాలయ్య కు అవార్డు పట్ల ఆనందోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా సినీ రంగంలో అవార్డులు ప్రకటించడం, ఆ అవార్డులు కూడా ఎన్టీఆర్ సినీ అవార్డులు ఇవ్వడం చాలా సంతోషదాయకమని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త పావులూరి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్యలు పేర్కొన్నారు. నందమూరి నటన రాజకీయ వారసులు, యువరత్న నటసింహం, శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ కు అవార్డు దక్కడం అందరికీ ఆనందోత్సాహమని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సినీ అవార్డులు ప్రకటించి ఎన్టీఆర్ సిని అవార్డుకు నందమూరి బాలకృష్ణ పేరు ప్రకటించడం పట్ల హిందూపురం నందమూరి అభిమానులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు సంతోషంగా సంబరాలు చేసుకున్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టి సంతోషం వ్యక్తం చేశారు. నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ఎన్టీఆర్ పేరిట అవార్డులు ప్రకటించడం ఎన్టీఆర్ ఇచ్చిన తగిన గుర్తింపు అని పేర్కొన్నారు. తెలుగు వారికోసం తెలుగు భాష కోసం పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ఎన్టీఆర్ చేసిన కృషి అజరామమని తెలియజేశారు. అలాగే తన అద్భుతమైన నటన విన్యాసం తో పాటు తెలంగాణలోని హైదరాబాద్ కేంద్రంగా బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ద్వారా వేలాది మంది రోగులను ఆదుకుంటున్న బాలయ్య సేవలకు తెలుగు ప్రేక్షకులు అభిమానం అందుకుంటున్నారన్నారు. ఆయన అద్భుత నటన విన్యాసంతో అనేక సందేశాత్మక చిత్రాలు అందిస్తున్న తరుణంలో లక్షలాదిమంది అభిమానం పొందుతున్నారని, అలాంటి సేవలను గుర్తించి బాలయ్యకు అవార్డు ఇవ్వడం ఎంతో గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్థ రెడ్డి, ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ నంబూరి సతీష్, ఎమ్మెల్యే పి ఏ బాలాజీ, రాష్ట్ర ఎస్సీ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్, నాయకులు భాస్కర్, అమర్నాథ్, మీడియా ప్రతినిధి చంద్రమోహన్ యాదవ్, డైమండ్ బాబా, రాము, నారాయణ స్వామి, శ్రీనివాసులు, కౌన్సిలర్లు రాఘవేంద్ర, అయూబ్, మల్లికార్జున, గిరీష్ కుమార్, దుర్గా నవీన్, యువత నాయకులు భార్గవ్, ఆమీన్, శేఖర్, భాష ఖాన్, అన్వర్, మోత్కుపల్లి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి కృషి చేయడం అభినందనీయం

### -డిసిసి అధ్యక్షులు ఎం.హెచ్ ఇనయతుల్లా

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పేద వర్గాల విద్యాభివృద్ధి కోసం మార్గదర్శి విద్యానికేతన్ నిర్వహకులు కృషి చేస్తున్నడు అభినందనీయమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.హెచ్ ఇనాయతుల్లా పేర్కొన్నారు. శుక్రవారం మార్గదర్శి విద్యానికేతన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత వేసవి బడులను ఆయన పరిశీలించారు. ఆయనతోపాటు హిందూపురం కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ శ్రీ యం.ఇ.కిఫాయతుల్లా హాజరయ్యారు. ఉచిత వేసవిబడి నిర్వాహకులు కె. సాయికళ, కె.మాళప్ప దంపతుల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వేసవి బడి విద్యార్థుల నుద్దేశించి వారు ప్రసంగించారు. గత 27 సంవత్సరాలుగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ఉచిత వేసవి బడులను నిర్వహించి పేద చిన్నారులకు నిస్వార్థ సేవలందిస్తున్న కె. సాయికళ మాళప్ప దంపతులను అభినందించారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటించి విద్యలో రాణించాలని పేర్కొన్నారు. తల్లిదండ్రులను, గురువులను, సమాజాన్ని గౌరవించాలని సూచించారు. చదువు విషయంలో అంతరాత్మను కూడా నమ్మకుండా పట్టుదలతో చదివి భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని విద్యార్థులకు తెలియచేశారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులను, కో ఆర్డినేటర్ లను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు. అనంతరం ఇనాయతుల్లా విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు యం.సి. గంగాధర్, ఉపాధ్యాయులు బి.యస్.కుమారి, మమత, శిరి, సాయి అరవింద్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



## శ్రీ మద్వి రాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామిని దర్శించుకున్న వైజాగ్ ఇంటెలిజెంట్ ఎస్పీ ఈశ్వర్ రాజు

**ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన మఠం మేనేజర్ ఈశ్వరచారి**



ప్రజాభూమి:బ్రహ్మంగారి మఠం

కాలజ్ఞాన సృష్టి కర్త ప్రముఖ పుణ్యక్షేత్రమైన బ్రహ్మంగారి మఠం మండల కేంద్రం లోని జగద్గురువు శ్రీమద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామిని శుక్రవారం వైజాగ్ ఇంటిలిజెన్స్ ఎస్పీ ఈశ్వర్ రాజు దర్శించుకున్నారు. వీరికి మఠం మేనేజర్ ఈశ్వరాచారి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి,ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. అనంతరం ఎస్పీ ఈశ్వర్ రాజు స్వామి వారు రచించిన కాలాజ్ఞాన విశేషాలు అడిగి తెలుసుకొన్నారు. అక్కడ నుండి స్వామి నివాసం చేసిన గృహం మరియు పరిసర ప్రాంతాలు సందర్శించారు.స్థానిక ఏఎస్ఐ గుర్రప్ప దగ్గర ఉండి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

## మెడికల్ కాలేజ్ ని పరిశీలించిన రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలరెడ్డి



ప్రజాభూమి పులివెందుల టౌన్

రాష్ట్ర పర్యటనలో భాగంగా శుక్రవారం వైయస్సార్ సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి చక్రాయపేట మండలం గండి ఆంజనేయ స్వామిని దర్శించుకుని అక్కడి నుండి వైయస్సార్ మెడికల్ కాలేజీ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పులివెందులపై కక్ష పెంచుకున్నాడు అన్నారు. పులివెందుల మెడికల్ కాలేజీకి 50 సీట్లు వస్తే ఆ సీట్లను కూటమి ప్రభుత్వం వెనక్కి పంపిన ఘనత వారికే దక్కిందన్నారు. పులివెందులలో 550 కోట్లు మెడికల్ కాలేజీ నిర్మించిన ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న కూడా చెప్పిన హామీలను ఇంతవరకు అమలు చేయలేదన్నారు. కూటమి నాయకులు లోకేష్ చెప్పిన విధంగా రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారన్నారు. వైకాపా నాయకుల మీద అనవసరమైన కేసులు పెడుతున్నారన్నారు. రెండు సంవత్సరాల పాటు రాష్ట్రంలో పర్యటిస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులను రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు దృష్టికి తీసుకువెళ్తామన్నారు. మహిళలు ఉచిత బస్సు ప్రయాణం కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. నిరుద్యోగులు నిరుద్యోగ భృతి కోసం ఎదురుచూస్తున్నారు అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందన్నారు. రాష్ట్ర ప్రజలు కూటమి ప్రభుత్వంపై ఇప్పటికే వేజారిపోయారన్నారు. అనంతరం ఆమె పులివెందుల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైయస్ ప్రమీలమ్మల నివాసానికి వెళ్లి వారితో పులివెందుల విషయాలపై చర్చించారు. అంతకు ముందుగా పులివెందుల వైకాపా నాయకులు పద్మనాభరెడ్డి, చంద్రమౌళి, ఫక్రుద్దీన్, సంపత్, కౌన్సిలర్లు లక్ష్మీ భార్గవి, లక్ష్మీ ప్రసన్న లు ఆమెను దుశ్శాల్వాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.

## వైకాపా ను వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన మైనార్టీ నాయకులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని సరస్వతి విద్యా మందిరం సమీపంలో ఉన్న మసీదు దగ్గర నివాసం ఉంటున్న ముస్లిం మైనారిటీ సోదరులు షేక్ బాషా (వేల్పుల భాష)15 కుటుంబాలు రఫీ , మా భాష, షబ్బీర్, భాష, కరిముల్లా, సత్తార్, హిమంబి, సాధకున్, మున్ని, షబానా, ఖాజాబీ, గౌసియా, తస్లిం, బావవలి,లు రాష్ట్ర మైనార్టీ అధికార ప్రతి నిధి,రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ షేక్ మహబూబ్ బాషా ఆధ్వర్యంలో శుక్రవారం పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ఆధ్వర్యంలో వైకాపాను వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చేరిన వారికి బీటెక్ రవి టిడిపి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకువచ్చే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. వార్డులో ఎవరికైనా పెన్షన్లు గానీ, నీటి సమస్య ,డ్రైనేజి సమస్య, రేషన్ కార్డుల సమస్య ఉంటే వెంటనే వాటిని పరిష్కరింప చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం జూన్ నెలలో ఇంట్లో ఎంతమంది పిల్లలు బడికి వెళ్తుంటే అందరికీ 15000 రూపాయలు ఇవ్వడం జరుగు తుందన్నారు. ఆగస్టు నెలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని కల్పించడం జరుగు తుందన్నారు. పార్టీలో దుర్గ పనిచేయాలని కష్టానికి తగ్గ ఫలితం ప్రతి ఒక్కరికి దక్కుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కాశీం వల్లి గంగాధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డిని కలిసిన యూత్ నాయకులు



ప్రజాభూమి పులివెందుల టౌన్

రాష్ట్ర అధికార ప్రతినిధి శ్యామలారెడ్డి పులివెందుల పర్యటనలో భాగంగా శుక్రవారం మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి నివాసం చేరుకుంది. ఈ విషయం తెలుసుకున్న పులివెందుల వైకాపా యూత్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, రవికుమార్, చెన్నూరు కార్తీక్, ప్రేమ్ రెడ్డి, కులాయప్ప ,సలీం తదితరులు ఆయన నివాసానికి చేరుకుని శ్యామల రెడ్డి , వైయస్ మనోహర్ రెడ్డితో ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కష్టపడి పని చేసే వారికి వైకాపా పార్టీలో మంచి పదవులు దక్కుతాయన్నారు . ఇప్పటి నుండే వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకుని అధికారులు దృష్టికి తీసుకువెళ్లాలన్నారు. రాబోయే రోజులు మళ్లీ మనమేనని కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుంచుకుంటుందన్నారు.

## ఎంక్వైరీ పేరుతో పింఛన్లు తొలగిస్తే కూటమి ప్రభుత్వ పతనం తప్పదు -సీపీఐ.

**కొత్త పింఛన్లు కోసం పాత పింఛన్లు తొలగించాలన్న ఆలోచన విరమించుకోవాలి సీపీఐ డిమాండ్**




ప్రజాభూమి పోరుమామిళ్ల :

ఎంక్వయిరీ పేరుతో పింఛన్లు తొలగించి, కూటమి ప్రభుత్వం పెన్షన్లు ఇస్తున్నది అన్న పేరు కోసం పాత పింఛన్లను తొలగించవద్దని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్, సిపిఐ మండల కార్యదర్శి రవికుమార్, ఏరియా కార్యవర్గ సభ్యులు కేశవ ప్రభుత్వం పై విలేకరుల సమావేశంలో మండిపడ్డారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ పోరుమామిళ్ల మండలంలోని అవ్వ తాతలను గత నెలలో పింఛన్లు ఎంక్వయిరీ చేయాలి అన్న పేరుతో నానా తిప్పలు పెట్టి, కడప రిమ్స్ హాస్పటల్ కు పిలిపించుకుని ఫింగర్ పెట్టాలి, సర్వర్లు పనిచేయలేదు అని అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో నరకయాతన చెవి చూపి, చివరకు ఎంక్వయిరీ పూర్తి చేయడం మంచిదే కానీ ఎంక్వయిరీ పేరుతో పింఛన్లు తొలగిస్తే కొత్త పింఛన్లు ఇస్తామని సాకులు చెబుతూ రాష్ట్రంలో ఎన్ని పింఛన్లు తొలగిస్తే అన్ని పింఛన్లు కొత్తవి మా ప్రభుత్వం ఇచ్చినదని గొప్పగా చెప్పుకోవడం కోసం పింఛన్లను తొలగించాలని చేస్తున్న తీరు చాలా బాధాకరమని అన్నారు. నిజానికి అర్హత లేని వారిని, దొంగ పింఛన్లు తీసుకున్న వారిని తొలగిస్తే మంచిదే. అర్హత కలిగిన పింఛన్దారులను ఒక్క పింఛన్ తొలగించిన రాబోవు పంచాయితీ ఎలక్షన్ మొదలుకొని అన్ని విధాలుగా ప్రభుత్వం కూల్చే వరకు పింఛన్దారుల ఆవేదన దారితీస్తుందని వారు కూటమి ప్రభుత్వాని హెచ్చరించారు.

## స్వచ్ఛందంగా వైయస్సార్ విగ్రహాల వద్ద తోరణాలు తొలగించిన బీటెక్ రవి

**దౌర్జన్యంగా వైకాపా నాయకులు తోరణాలు, జెండాలు తొలగించడం దారుణం**

**చెప్పినా వినకుండా వైకాపా నాయకులు రౌడీల్లా వ్యవహరించారు**

**పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి**






ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రింగ్ రోడ్డు సమీపంలో ఉన్న వైయస్సార్ విగ్రహం చుట్టూ ఏర్పాటు చేసిన తోరణాలను శుక్రవారం పులివెందు ల నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బీటెక్ రవి) మాజీ పట్టణ అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి, లు స్వయంగా కట్ చేసి తొలగింపజేశారు.ఈ సంద ర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ వైకాపా నాయకు ల కన్నా వైయస్ రాజశేఖర్ రెడ్డి అంటే మాకు ఎంతో అభిమానం ఉందన్నారు. మహానాడు కార్య క్రమం అయిపోయిన వెంటనే మేమే తొలగిస్తామని చెప్పినా కూడా కొంతమంది వైకాపా గుండాలు అక్కడికి వచ్చి తోరణాలు, జెండాలు పీకి కాళ్లతో తొక్కి ఇష్టానుసారంగా చేయడం జరిగిందన్నారు. ఒకవేళ తొలగించాలని ఉంటే మున్సిపల్ కమిష నర్ కానీ, పోలీసులకు గాని తెలియజేయాలన్నా రు. మా వాళ్లు వెళ్తే వారిపై దాడికి పాల్పడ్డారన్నా రు. చేతగాని దద్దమ్మ రాజకీయం చేస్తున్నది మేము కాదని దద్దమ్మ రాజకీయం చేస్తున్నది వైకాపా నాయకులు అని ఆయన అన్నారు. వైయస్సార్ మీద అంతా అభిమానం ఉంటే ఆయన సోదరుని చంపిన వారిని బయట పెట్టాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి సతీమణికి, కుమార్తె షర్మిల కు అన్యాయం జరిగిందని వారికి న్యాయం చేయాల న్నారు. రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు తోరణాలు తగలకుండా కట్టడం జరిగిందన్నారు. ఒకవేళ వేరే చోటు మేము ఏర్పాటు చేసుకుందామంటే రింగ్ రోడ్డు చుట్టూ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలే ఉన్నాయ న్నారు. టిడిపి తోరణాలు తొలగించిన వారిని కఠినంగా శిక్షించా లన్నారు. న్యాయబద్ధకంగా వైయస్ షర్మిలకు రావలసిన ఆస్తిని రాకుండా చేసింది ఎవరు అని ఆయన ప్రశ్నించారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రాముడైతే లక్ష్మణుడిగా పనిచేసిన వ్యక్తి వయసు వివేకానంద రెడ్డి అన్నారు. వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో అభియోగాలు ఎవరు ఎదుర్కొంటున్నారో తెలపాలన్నారు. ఐదేళ్ల వైఎస్ రాజశేఖర్ రెడ్డిని మరచి ఇప్పుడు మళ్లీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అడ్డం పెట్టుకొని రాజకీ యాలు చేస్తున్నారన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ ను పది రోజుల్లో ఏర్పాటు చేస్తామని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ఎవరిపైన అయినా కక్షసాధింపులు మేము చేశామని నిరూపిం చగలరా అని ఆయన ప్రశ్నించారు. పోలీసులు అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేసింది వైసీపీ నాయకులు అన్నారు. గత ప్రభుత్వంలో కడప నుండి వస్తున్న నన్ను అరెస్టు చేసి ప్రైవేట్ వ్యక్తులకు అప్పచెప్పిన వారు మీరు కాదా అనే ప్రశ్నించారు. వైయస్ అవినాష్ రెడ్డి పోలీసులను అడ్డం పెట్టుకొని సిబిఐ అధికారుల నుంచి తప్పించుకున్నది వాస్తవం కాదన్నారు. వైయస్ అవినాష్ రెడ్డి తల్లిని సైతం అడ్డంపెట్టుకుని సీబీఐకి దొరకకుండా తప్పించుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం మండ లం మారెడ్డి జోగిరెడ్డి, తొండూరు మండలం ఇంచార్జ్ జయభరత్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, అజ్జుగుట్టు రవితేజ రెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా, అక్కులుగారి విజయకుమార్ రెడ్డి, ఖాసిం వలి, గంగాధర్ రెడ్డి, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం యోగాతో ఆరోగ్యానికి రక్షణ-కోదండ రాముని సన్నిధిలో యోగా సందేశం

**యోగ ఆసనాలు శరీరాన్ని శక్తివంతంగా మరియు స్థిరంగా ఉంచేందుకు సహకరిస్తాయి**

**వైయస్సార్ కడప జిల్లా ఆర్డీవో జాన్ ఇర్విన్**





ప్రజాభూమి ఒంటిమిట్ట :

ప్రజల్లో ఆరోగ్య పట్ల అవగాహన పెంచుతూ, సంపూర్ణ శారీరక-మానసిక శ్రేయస్సును లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'యోగాంధ్ర' కార్యక్రమంలో భాగంగా, ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయ దక్షిణ గోపురం వైపు ఉన్న పార్కులో శుక్రవారం ఉదయం యోగా శిబిరం నిర్వహించారు. ఆధ్యాత్మికత నిండిన ఆలయ పరిసరాల్లో యోగా సాధన సాగడంతో పాల్గొన్నవారికి ఓ ప్రత్యేక అనుభూతి కలిగింది.

అధికారుల సమూహిక చొరవ

ఈ కార్యక్రమంలో కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, జడ్పీ సీఈవో ఓబులమ్మ, డిపిఓ రాజ్యలక్ష్మి, డిఆర్ఓ విశ్వేశ్వర నాయుడు, స్పెషల్ ఆఫీసర్ బ్రహ్మయ్య, ఒంటిమిట్ట ఎంపీపీ నల్లగొండ లక్ష్మీదేవి,తహసిల్దార్ రమణమ్మ, ఎంపీడీవో గౌస్ బాషా, ఎంఈఓ వెంకటసుబ్బయ్య, తెలుగుదేశం మండల శాఖ అధ్యక్షుడు నరసింహ రెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, వైద్య సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, మహిళలు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు. అధికారుల ఈ ఉత్సాహభరిత పాత్ర స్థానిక ప్రజల్లో యోగం పట్ల చైతన్యం పెంచింది.

యోగ సాధన – ఆరోగ్యానికి ఆధారం

కార్యక్రమంలో యోగా ఇన్స్ట్రక్టర్లు ప్రాథమిక యోగా ఆసనాలు, ప్రాణాయామం, ధ్యానం నిర్వహించి వాటి లాభాలను వివరించారు. వారు పేర్కొన్నదేమిటంటే "రోజుకు కేవలం 30 నిమిషాలు యోగా చేస్తే శారీరక ధృడత్వం, మానసిక శాంతి సిద్ధిస్తాయి. ఒత్తిడిని తుడిచిపెట్టే ఉత్తమ మార్గం ఇది" అని.

యోగాంధ్రకు ప్రజల్లో స్పందన

ఆర్డీవో జాన్ ఇర్విన్ మాట్లాడుతూ – యోగాంధ్ర కార్యక్రమం ద్వారా ఆరోగ్య జీవనశైలి ప్రతివారికి చేరేలా పనిచేస్తోంది. దేవాలయ వేదికలు ఈ కార్యక్రమాలకు బాగా సరిపోతున్నాయన్నారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నాటికి మరో యోగా శిబిరం నిర్వహించే దిశగా ప్రయత్నిస్తున్నాం. ప్రజల సహకారం యథావిధిగా కొనసాగితే, దీన్ని పండుగలా నిర్వహించేందుకు సిద్ధం అవుతామని తెలిపారు.జడ్పీ సీఈవో ఓబులమ్మ వ్యాఖ్యానిస్తూ %-% "ఇది కేవలం శారీరక సాధన మాత్రమే కాదు, జీవన విలువల వైపు తీసుకెళ్ళే ఆధ్యాత్మిక మార్గం కూడా" అని చెప్పారు.డిపిఓ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ "ఇలాంటివి ప్రతి మండలంలో, ప్రతి స్కూల్ స్థాయిలోనూ నిర్వహిస్తే యువతలో ఆరోగ్య చైతన్యం పెరుగుతుంది" అని అన్నారు.

ప్రజల నుంచి హర్షాతిరేకం

వైద్య సిబ్బంది ఆరోగ్యంపై సూచనలు ఇచ్చారు. వాలంటీర్లు మరియు స్థానిక యువత పెద్ద ఎత్తున సహకరించారు. ప్రజలు ఈ తరహా కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని కోరారు. దేవస్థానం వాతావరణంలో ఇలాంటి యోగా శిబిరాలు ఆధ్యాత్మికతతో కూడిన ఆరోగ్య సాధనలకు మార్గం చూపుతాయని అన్నారు.

## సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 55 వ ఆవిర్భావ దినోత్సవ జయప్రదం

**పోరుమామిళ్ల ల్లో కరెంట్ ఆఫీస్ ముందు సిఐటియు 55 సంవత్సరాల సందర్భంగాజెండా ఆవిష్కరణ**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు**




ప్రజా భూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్లలో లోని కరెంట్ ఆఫీస్ ముందు 55 సంవత్సరాల సిఐటియు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సిఐటియు జెండా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవప్రసాదు ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగిందిఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ మాట్లాడుతూ.... సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు మే 30 1970 సంవత్సరంలో కలకత్తా నగరంలో ఐక్యత పోరాటం అనే నినాదంతో ఆవిర్భవించడం జరిగిందని ఇప్పటికీ 54 సంవత్సరాల పూర్తి చేసుకొని 55వ సంవత్సరంలోకి సిఐటియు అడుగు పెట్టిందన్నారు 54 సంవత్సరాల పాటు కార్మికుల హక్కుల కోసం కార్మికుల శ్రేయస్సు కోసం రాజులేని పోరాటాలు ఎన్నో దేశవ్యాప్తంగా చేశారన్నారు దేశంలోని కార్మికులకి సమస్య వచ్చిన సిఐటి అగ్రభాగాల నిలిచి అప్పటికప్పుడు వారి పనులను పరిష్కారం చేయడంలో ముందు ఉందన్నారు ఇప్పుడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను బానిసలుగా చేసి దానికోసం నాలుగు లేబర్ కోళ్లు తీసుకుని వచ్చిందన్నారు 29 లేబర్ చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోర్సుగా మార్చి కార్మికుల పైన మరింత పని భారము మోసే మోపే దానికోసం కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు కార్మికులకు సిఐటి ఎర్రజెండా ఎప్పటికీ కార్మికులకు అండగా ఉంటుందన్నారు లేబర్ కోర్సు రద్దు అయ్యే వరకు రాజీలేని పోరాటం చేస్తామన్నారు జులై 9వ తేదీన దేశవ్యాప్తంగా అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని సమ్మె చేస్తున్నామన్నారు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికులను మతం పేరుతో విభజిస్తుందన్నారు కార్మికులు కర్షకులు రైతులు ఐక్యమైతే భారతదేశంలో బిజెపి నామరూపం లేకుండా పోతుందేనే భయంతో ఈ విధంగా కార్మికుల మధ్య ఐక్యత లేకుండా చేస్తుందన్నారు కార్మికులు ఎప్పటికైనా ఐక్యంగాక పోక తప్పదు అన్నారు లేబర్ కోర్స్ తిప్పి కొడతామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు గురయ్యా గౌసియాభేగం నారాయణ బీబీలు మేరీ రఫాయిలు ఓబులమ్మ ఓబులయ్య కార్మికులు పాల్గంటున్నారు.

## టిడిపి కార్యదర్శి చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలు

**జన్మదినశుభాకాంక్షలు తెలిపిన ఒంటిమిట్ట ఎంపీపీ ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి.**

ప్రజాభూమి ఒంటిమిట్ట:

అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌరవ చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలు ఆయన స్వగృహంలో శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు ఒంటిమిట్ట మండల ఎంపిపి ప్రతినిధి నల్లగొండ సుబ్బారెడ్డి, చింతరాజుపల్లి సర్పంచ్ ప్రతినిధి బొడ్డే రమణ, ఎంపీటీసీ సుంకేసుల భాష టిడిపి సీనియర్ నాయకులు సుధాకర్ రాజు,ఒంటిమిట్ట మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ అజ్మతుల్లా, జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు అనంతరం నల్లగొండ సుబ్బారెడ్డి దుశ్యాలవ పూలమాలవేసి ఘనంగా సన్మానించారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.



## అండగా ఉంటాం: టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ ని కలిసిన జిల్లా ఇన్చార్జి, మంత్రి సవిత

ప్రజాభూమి కడప

విద్యుద్ఘాతానికి గురైన టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ రెడ్డిని అన్ని విధాలా ఆదుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ ప్రైవేటు సూపర్ స్పెషాల్టీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కిరణ్ కుమార్ ను కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డితో కలిసి ఇన్చార్జి మంత్రి సవిత గురువారం పరామర్శించారు. ప్రమాదం జరిగిన తీరును కిరణ్ కుమార్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న వైద్య సేవల గురించి ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కుమారుడు విద్యుత్ షాక్ కు గురికావడంతో కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న కిరణ్ కుమార్ రెడ్డి తల్లిని మంత్రి సవిత ఓదార్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ అన్ని విధాలా అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడారు. మూడ్రోజుల కిందట తన ఇంటిపై టీడీపీ జెండా కడుతుండగా కిరణ్ కుమార్ విద్యుద్ఘాతానికి గురయ్యాడని మంత్రి తెలిపారు. విషయం తెలుసుకున్న వెంటనే మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆవేదనకు గురయ్యారన్నారు. తక్షణమే వెళ్లి కార్యకర్తను పరామర్శించాలని లోకేశ్ ఆదేశించినట్లు మంత్రి సవిత తెలిపారు. విద్యుద్ఘాతం వల్ల కిరణ్ కుమార్ తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రస్తుతం కిరణ్ కుమార్ కు మెరుగైన వైద్యమందిస్తున్నామన్నారు. ఇంకా అవసరమైతే మరింత వైద్య సేవల కోసం వేరే ఆసుపత్రికి తరలించే ఆలోచన చేస్తున్నామన్నారు. టిడిపి కార్యకర్త కిరణ్ కుమార్ కుటుంబానికి పార్టీ అధిష్టానం అండగా ఉంటుందని, అన్ని విధాలా ఆదుకుంటామని మంత్రి సవిత భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో కమలాపురం ఎమ్మెల్యే చైతన్య రెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ప్రజాభూమి


# శెట్టిపల్లి భూముల సమస్య త్వరలోనే పరిష్కరిస్తాం

## తుడా చైర్మన్, ఉపాధ్యక్షులు సి.దివాకర్ రెడ్డి

ప్రజాభూమి,తిరుపతి



శెట్టిపల్లి.భూముల సమస్యలను త్వరలోనే పరిశీలిస్తామని తుడా చైర్మన్ సి.దివాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం శెట్టిపల్లి భూములను చైర్మన్ సి.దివాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తుడా, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కృతంగా ఉన్న శెట్టిపల్లి భూముల పరిష్కారానికి అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. గత 10 సంవత్సరాలుగా రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. రైతులకు , సైట్లు కొనుగోలు చేసిన వారికి ఎక్కడ ఇవ్వాలనే విషయాలపై చర్చిస్తున్నామని అన్నారు. చిన్న చిన్న సమస్యలు ఉంటే సర్దుకుని ముందుకు వెళ్లేందుకు సహకరించాలని అన్నారు. వేల కుటుంబాలు ఆధారపడి ఉన్న శెట్టిపల్లి భూములను అభివృద్ధి చేస్తామని అన్నారు. ప్రభుత్వం తరపున ఈ భూములను అభివృద్ధి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని అన్నారు. రాబోయే రోజుల్లో త్వరగా రోడ్లు, మౌలిక సదుపాయాలు కల్పించి, మహా నగరంగా తీర్చిదిద్దనున్నామని అన్నారు. తుడా తరపున ఇంత త్వరగా అభివృద్ధి చేశారా అనేలా చేస్తామని అన్నారు. ఈ పరిశీలనలో తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ. రవీంద్ర, ప్లానింగ్ ఆఫీసర్ దేవికుమారి, తహసీల్దార్ భాగ్యలక్ష్మి , ఉద్యానవన శాఖాధికారి మాలతి, సర్వేయర్లు దేవానంద్, కోటేశ్వర రావు, పలువురు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## యూపీ మంత్రికి ఘన స్వాగతం

ప్రజా భూమి, చంద్రగిరి:



తిరుమల తిరుపతి పర్యటన నిమిత్తం విచ్చేసిన ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర మంత్రి సంజయ్ సింగ్ గంగ్వార్ కు ఘన స్వాగతం లభించింది. రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన ఆయనకు జయరాం ఇండస్ట్రీస్ అధినేత శాఖమూరి సతీష్ బాబు, పిఆర్వో కేపీ ప్రసాద్ లు ఎయిర్పోర్టు వద్ద స్వాగతం పలికారు. అనంతరం ఆయన తిరుమల శ్రీవారితో పాటు తిరుచానూరు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు మంత్రికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లను చేసి, తీర్థ ప్రసాదాలను అందజేసారు.

## ఆటిజం కేంద్ర నీ పరిశీలించిన సమగ్ర శిక్ష సహిత విద్య సమన్వయకర్త ఐ ఈ కోఆర్డినేటర్

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం మండలం లోనే జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలను ప్రకాశం జిల్లా సమగ్ర శిక్ష.సహిత విద్య సమన్వయ కర్త ఐ. ఈ.కో ఆర్డినేటర్ అయినటువంటి పి.నాగేంద్ర నాయక్ సందర్శించి ఈ పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న ఆటిజం కేంద్ర తరగతి గదులను స్కూల్ సిబ్బంది తో కలిసి పరిశీలించడం జరిగింది.తరువాత స్కూల్ సిబ్బందికి తగినటువంటి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మార్కాపురం మండలం లో ఐ.ఈ.ఆర్.పి లు నిర్వహిస్తునటువంటి ప్రత్యేక విద్యార్థుల గుర్తింపు పాఠశాలలో విద్యార్థుల నమోదు కార్యక్రమాన్ని పరిశీలించడం జరిగింది.పిల్లల తల్లిదండ్రులకు పిల్లల లోపం గురించి అడిగి వారికి సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో పి.నాగేంద్ర నాయక్ సార్.ఐ. ఈ.ఆర్. పి లక్ష్మీదేవి.మాలిక్ సార్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండ్ ని పరిశీలించిన ఎమ్మార్వో చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆర్టీసీ అధికారులతో కలిసి ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు ను పరిశీలించిన అనంతరంబస్టాండ్ లో అసంపూర్తిగా ఉన్న టాయిలెట్లు పరిసరాల అ శుభ్రత మరియు ప్రయాణికులతో అడిగి తెలుసుకున్నారు ఆర్టీసీ అధికారులతో అసహనం వ్యక్తం చేశారు తక్షణం ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించి న ఎమ్మార్వో చిరంజీవి

## జిల్లా అధికారుల చొరవతోరామిరెడ్డిపల్లి సచివాలయం తాళాలు తెరిచిన కూటమినేతలు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



చంద్రగిరి మండలం రామిరెడ్డిపల్లి పంచాయతీలోఉప సర్పంచ్ కు చెక్ పవర్ ఇవ్వాలనిసచివాలయానికికూటమి నాయకులుతాళం వేశారు.పై విషయమై జిల్లా అధికారులకు సచివాలయం సిబ్బంది సమాచారం ఇవ్వడంతోసచివాలయం సిబ్బందిపై దౌర్జన్యానికిప్రయత్నించినట్టు సమాచారం. పై విషయమైజిల్లా అధికారులు చొరవతోశుక్రవారం ఉదయం కూటమి నాయకులు తిరిగి సచివాలయతాళాలు తెరిచారు. పంచాయితీలోకూటమి నేతలుబరితెగింపుతో బెంబేలెత్తిపోతున్న పంచాయతీ అధికారులు.ఇక్కడ మేము ఉద్యోగం చేయలేం బాబోయ్ అంటూ ఉన్నతాధికారులకు మొరపెట్టుకుంటున్న ఉద్యోగులు.విషయం బయటకు పోకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ విషయం బయటకు తెలియడంతో భయపడుతున్న ప్రజలు.

## తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన పులివర్తి నాని..!

ప్రజా భూమి, చంద్రగిరి:



దేవుని గడప కడపలో 3 రోజులుగా జరిగిన తెలుగుదేశం పార్టీ మహానాడు పండుగకు వచ్చి విజయవంతం చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలుతెలిపిన చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని.రాష్ట్ర ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పై నమ్మకం, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పై ఉన్న విశ్వాసంతో ప్రతి ఒక్కరు మహానాడును వచ్చి, విజయవంతం చేసిన మహానాడు కమిటీ సభ్యులకు,కృతజ్ఞతలు తెలుపుతూ , పార్టీ ఏ బాధ్యత అప్పగించిన ఎల్లవేళల తెలుగుదేశం పార్టీ సేవకుడిగా ముందుంటానుఅని, చంద్రగిరి నియోజక వర్గం నుంచి మహానాడు పండుగకు విచ్చేసిన తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా ప్రత్యేక కృతజ్ఞతలుతెలియజేశారు.

## ఘనంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి చప్పిడి మహేష్ జన్మదినవేడుకలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:




అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గౌరవ " చప్పిడి మహేష్ నాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు ఈ జన్మ దిన వేడుకల్లో ఒంటిమిట్ట మండల టిడిపి మండల నాయకులు దున్నుతుల రఘురాం రెడ్డి, సలాబాదు ప్రతాపరెడ్డి, వినోద్ కుమార్ రెడ్డి, మల్లీ యాదవ్, దున్ను తుల వినోద్ కుమార్ రెడ్డి, గాలి నాగేంద్ర జన్మదిన వేడుకల్లో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# శిల్పకళ నైపుణ్యం శ్రీనివాసుడి ప్రతిరూపం- టీటీడీ శిల్ప కళాశాలలో శిక్షణ ఫలితం

## - శిల్పి సోమశేఖర్ స్వయం ఉపాదికి మార్గం

ప్రజా భూమి,తిరుపతి





ప్రభుత్వ ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా చేతి వృత్తిలో నైపుణ్యాన్ని మెరుగుపరచుకుని స్వయం ఉపాధి వైపు అడుగులు వేస్తున్న వారు లేకపోలేదు. ముఖ్యంగా కొందరు కష్టపాధ్యమైనప్పటికీ శిల్ప కళ వ%-%త్తని ఎంచుకుని ప్రత్యేకంగా శిక్షణ పొంది జీవనోపాదికి మార్గం సుగుమం చేసుకున్నారు. చిన్నపాటి కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకుని కొయ్యలో పలు దేవతా మూర్తుల ప్రతిరూపాలను తయారుచేసి స్వయం ఉపాధిని మెరుగుపరచుకుని ముందుకెళ్తున్నారు. అలాంటి వారిలో ఒక్కరైన శిల్పి జీవనశైలికి సంబందించిన ప్రత్యేక కథనం...

తిరుపతి నగరం ఓటేరు తిరుమలనగర్‌కు చెందిన శిల్పి సోమశేఖర్ కొయ్యపై చెక్కిన శ్రీనివాసుడి ప్రతిరూపం అతనిలోని కళానైపుణ్యానికి అద్దం పడుతుంది. టీటీడీ ఆద్వర్యంలోని శ్రీ వేంకటేశ్వర సంప్రదాయ ఆలయ శిల్ప శిక్షణ సంస్థ (శిల్ప కళాశాల) దారు (కొయ్య) ప్రతిమల తయారీకి సంబంధించి నాలుగేళ్ల డిప్లొమా కోర్సు పూర్తి చేసిన సోమశేఖర్ ఆ తరువాత వెనక్కి చూడలేదు. శిల్ప కళ వృత్తిని నమ్ముకుని మొదటగా నగరంలోని ఒక ప్రయివేటు తయారీ సంస్థలో సుమారు 20 ఏళ్ల పాటు దినసరి కూలీగా చేరాడు. చాలీ చాలనీ దినసరి వేతనంతోనే జీవన బారం ఏర్పడింది. కుటుంబ పోషణకు ఖర్చులు పెరిగి పోవడంతో స్వంతంగానే చిన్నపాటి కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నారు. తెలిసిన వారితో రుణం తీసుకుని దేవతామూర్తల ప్రతిమల తయారీకి అవసరమైన కొయ్య, ఇతర వస్తు పరికరాలు సిద్ధం చేసుకున్నారు. గత ఐదేళ్లుగా తానొక్కడే శ్రినివాసుడి ప్రతిమలతో పాటు లక్ష్మిదేవి, వినాయకుడు, శ్రీకృష్ణుడు వంటి కళా రూపాలను తయారుచేసి చేతి కళావృత్తుల ప్రధన్నన, అమ్మకాలు చేపట్టారు.

చేతితో చెక్కిన శ్రీనివాసుడి ప్రతిమలకు ప్రత్యేక ఆదరణ...

కొయ్య ప్రతిమల తయారీలో అడుగుల విధానం పాటించి లెక్కిస్తారు. ఒక్కటిన్న అడుగు ప్రతిమ తయారీకి నాలుగు రోజులు కాగా రెండు అడుగుల తయారీకి ఆరు రోజులు, రెండున్నర అడుగుకు పది రోజులు, మూడు అడుగలకు పదిహేను రోజులు, ఐదు అడుగుల తయారీ మేరకు 30 రోజుల పాటు శ్రమించాల్సి ఉంటుంది. కాగా చేతితో చెక్కిన శిల్పాలకు, మిషనరీతో తయారు చేసిన వాటికి చాలమేరకు వ్యత్యాసం ఉంటుంది. చేతితో తయారు చేసిన కొయ్య ప్రతిమలో శిల్పి యొక్క ఏకాగ్రత, శ్రమ, పట్టుదల, కార్యదీక్ష వంటివి కళ్లకు కట్టినట్లు కనిపిస్తాయి. చాల శాతం మేధావి, సంపన్న వర్గాలు ఇలాంటి దేవతామూర్తుల కొయ్య ప్రతిమలను కోనుగోలుపై ఆసక్తి చూపుతున్నారు. అయితే హ్యాండీ క్రాఫ్ట్ కార్పోరేట్ వ్యాపార సంస్థల నిర్వాహకులు చిన్నపాటి కుటీర పరిశ్రమల నుంచి వెలువడే శిల్పకళ ఉత్పత్తులను సేకరించే దిశగా ప్రోత్సహిస్తే వారి ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే అవకాశం ఉంటుంది.

### శ్రమకు తగ్గ ఫలితం చాలు...

శిల్ప కళను ఇష్టంగా భావించిన నేను కొయ్య ప్రతిమల తయారీకి సంబంధించి శ్రీ వేంకట్వేర శిల్ప కళాశాలలో నాలుగేళ్ల డిప్లొమా కోర్సును పూర్తి చేశాను. మినిష్టి ఆఫ్ టెక్స్ టైల్స్ గౌర్నమెంట్ ఆప్ ఇండియా నుంచి ఆర్టిసన్ ఐడెంటీ కార్డు పొందాను. ఆ తరువాత ఒక శిల్పకళ ఉత్పత్తుల తయారీ సంస్థలో నా పనితీరు మెరుగుపరచుకున్నాను. ఆ తరువాత కొయ్యలో దేవతామూర్తుల ప్రతిమల తయారీకి స్వతంగా చిన్నపాటి కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నాను. నా ఉత్పత్తుల ప్రదర్శన అమ్మకాలలో శ్రమకు తగ్గ ఫలితం వస్తే చాలనే భావనతో ముందుకెళుతున్నాను.





దేవతామూర్తుల కొయ్య ప్రతిమల కోసం సంబంధించి 9963794847: 9885229533 అనే ఫోన్ నెంబర్లను సంప్రదించి ఆరరుపై పొందవచ్చు.

# తిరుమల భద్రతపై రాష్ట్ర డీజీపీ, టీటీడీ ఈఓ ఉన్నత స్థాయిసమీక్ష సమావేశం..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుమల)



దేశంలో ప్రస్తుతం నెలకొని ఉన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తిరుమలలో భద్రతను ఏ విధంగా మరింత బలోపేతం చేయాలన్న అంశం పై ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరిష్ కుమార్ గుప్తా, టీటీడీ ఈవో జె. శ్యామల రావు సమక్షంలోశుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో ఉన్నత స్థాయి భద్రత సమావేశంజరిగింది.ఈ సమావేశంప్రారంభంలోముందుగా తిరుపతి ఎస్పీ మరియు టీటీడీ ఇన్ ఛార్జ్ సీవీఎస్వో హర్షవర్ధన్ రాజు భద్రతాఅంశాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో తిరుమలకు ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని మెరుగైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయడం అవసరమని తెలిపారు. ఏపీఎస్పీ, డీఏఆర్, ఎస్పీఎఫ్, హెూంగార్డు, సివిల్ పోలీసు, టీటీడీ సెక్యూరిటీతోపాటు అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనే డిజాస్టర్ మేనేజ్‌మెంట్ టీమ్ ఏర్పాటుపై దృష్టి పెట్టాలన్నారు. వివిధ సెక్యూరిటీ ఏజెన్సీలకు స్థిరమైన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ రూపొందించాలనిసూచించారు.అలిపిరి వద్ద బహుళ స్థాయి వాహన తనిఖీ వ్యవస్థ, డిఫెన్స్ ఏజెన్సీలతో కలసి సెన్సార్ ప్లే సిస్టమ్, ఆధునిక భద్రతా పరికరాలు, సైబర్ భద్రతవ్యవస్థను బలోపేతంచేయడం వంటి అంశాలపై కూడా ఆయనచర్చించారు.అనంతరం టీటీడీ ఈవో జె.శ్యామల రావు మాట్లాడుతూ, భద్రతపై అనుబంధ ఏజెన్సీలతో ఒక సమన్వయ వ్యవస్థ అవసరమని అభిప్రాయ పడ్డారు. తిరుమలలో సైబర్ భద్రతా వ్యవస్థను మరింతగా బలోపేతం చేయాలని పేర్కొన్నారు. విస్తృతస్థాయిలో తిరుమల భద్రతా సమీక్ష నిర్వహించడంపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్ మధుసూదన్ రెడ్డి, అడిషనల్ డీజీ ఇంటలిజెన్స్ మహేష్ చంద్ర లడ్డా, అనంతపురం రేంజ్ డీఐజీ డా.శేముషి, ఐఎస్ డబ్ల్యు ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్,డీఎఫ్ఓ వివేక్ ఆనంద్, అలాగే వివిధ భద్రతా బలగాల అధికారులు పాల్గొన్నారు.టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, టీటీడీ నిఘా మరియు భద్రత అధికారులు, వివిధ విభాగాలటీటీడీఅధికారులు కూడా ఈసమావేశంలో పాల్గొన్నారు.

## ఎస్వీ మ్యూజియం సందర్శించిన టీటీడీ చైర్మన్ బి ఆర్ నాయుడు..!

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుమల)



తిరుమలలో ఎస్వీ మ్యూజియం ఆధునీకరణ పనులను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు బోర్డు సభ్యురాలు పనబాక లక్ష్మి తో శుక్రవారం సాయంత్రం సందర్శించారు.ఈ సందర్భంగా టీసీఎస్ సంస్థ సి ఎస్ ఆర్ కింద రూపొందిస్తున్న గ్యాలరీలను ఆయన పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.తిరుమల క్షేత్ర చరిత్ర, వైభవం, పురాణాల విశిష్టత ప్రతిబింబించేలా, భక్తులకు ఆధ్యాత్మిక జ్ఞానం అందించేలా మ్యూజియాన్ని అభివృద్ధి చేసి పూర్తిస్థాయిలో భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని చైర్మన్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ఆరోగ్య శాఖ మరియు ఇంచార్జ్ చీఫ్ మ్యూజియం ఆఫీసర్ సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ మధుసూదన్, ఏవిఎస్వో విశ్వనాధ్, మ్యూజియం క్యూరేటర్ శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు: జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్

ప్రజాభూమి,తిరుపతి



బాల కార్మికులను గుర్తించి బడి ఈడు పిల్లలు బడిలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని కార్మిక శాఖ మరియు విద్యా శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ కార్మిక శాఖ విద్యాశాఖ, తదితర శాఖలతో, పలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో బాల కార్మికుల గుర్తింపునకు తీసుకోవలసిన చర్యలపై, స్పెషల్ డ్రైవ్ నిర్వహణ, వారి రిహబిలిటేషన్ అంశాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ లను నిర్వహించాలని ఆదేశించిందని, ఆ మేరకు కార్మిక శాఖ, విద్యా శాఖ తదితర అధికారుల టాస్క్ ఫోర్స్ బృందం మన జిల్లాలో జూన్ 1 నుండి 30వ తేదీ వరకు బాల కార్మికుల గుర్తింపు కొరకు ప్రత్యేక తనిఖీ డ్రైవ్ నిర్వహించాలని ఆదేశించారు. బాల కార్మిక వ్యవస్థ అనేది సమాజంలో ఒక సామాజిక సమస్య అని, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యత తీసుకోవాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖలు కార్మిక శాఖ, విద్యాశాఖ, ఎస్ ఎస్ ఎ, స్త్రీ మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వచ్ఛంద సంస్థలు ముఖ్య భూమిక పోషించాలని అన్నారు. జిల్లాలో ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్, రైల్వే స్టేషన్, ఆటోనగర్, ఇటుకల బట్టీలు, దుకాణాలు, హెూటల్ లలో తదితర ప్రాంతాలలో బాల కార్మికులను స్పెషల్ స్క్వాడ్ లు తనిఖీ చేసి బాల కార్మికులను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి, సదరు పిల్లలను విద్యాశాఖ ద్వారా వారి విద్యా స్థాయిని బట్టి సంబంధిత పాఠశాలలో, అవసరైన వారికి బ్రిడ్జి ఎడ్యుకేషన్ అందిస్తూ వారికి వసతి సౌకర్యాలను కల్పించాలన్నారు. అదేవిధంగా కార్మిక శాఖ సంబంధిత యజమానులపై బాల కార్మిక నిర్మూలన చట్టం తదితర చట్టాల మేరకు కేసులు నమోదు చేసి చట్ట కరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రత్యేక తనిఖీలో భాగంగా తనిఖీ బృంద సభ్యులు బాతుల పెంపకం దారులపై ప్రత్యేక దృష్టి సారించి బాల కార్మికులను గుర్తించి యజమానులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సూచించారు. అనంతరం కార్మిక శాఖకు సంబంధించిన బాల కార్మిక నిషేధ చట్టం గోడపత్రికలను కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి ఆవిష్కరించారు ఈ సమావేశంలో ఇంచార్జి ఉప కార్మిక కమిషనర్ ఓంకార రావు, సహాయ కమిషనర్ చిన్నలాలప్ప, డీఎస్పీ శ్రీలత, డి ఎం హెచ్ ఓ బాలాజీ నాయక్, డిఈఓ కుమార్, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని వసంత బాయి, సహాయ కార్మిక అధికారులు మరియు ప్రగతి ఎన్జీవో ప్రతినిధులు, పలువురు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు

## రక్షించే వారే శిక్షిస్తుంటే సామాన్య ప్రజలు తమ గోడు ఎవరికి చెప్పుకోవాలి?

### నేషనల్ ఆల్ హాది వెల్ఫేర్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ గౌరవ సలహాదారుడు గాలిబ్ షహీద్...

ప్రజాభుమి ప్రతినిధి,విజయవాడ



తెనాలి లో నడి రోడ్డు పై పోలీస్ వారు దళిత మరియు మైనారిటీ యువకులను కొట్టటా న్ని అలహాది వెల్ఫేర్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ ఖండిస్తుంది పోలీస్ వారే శిక్షలు వేయాలంటే , ఇంకా న్యాయస్థానాలు ఎందుకు పోలీస్ వారికీ న్యాయ వ్యవస్థ మీద న్యాయస్థానం మీద నమ్మకం లేదా మీకు శిక్షించే హక్కు ఎవరు ఇచ్చారు ఇది పూర్తిగా మానవ హక్కుల ఉల్ల%శీ%ఘన కదా చట్టాన్ని అమలు చేయాల్సినవారే చట్టాన్ని ఉల్లాంఘించటం ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు జరిగిన సంఘటన న తరువాత ప్రజలు పోలీస్ వారి వద్ద వెళ్లి ఏమైనా చెప్పలాంటే భయపడాల్సిన పరిస్థితి ఏర్పడింది తప్పు చేసినవారిని కేసు ఫైల్ చేసి న్యాస్థానం ముందు హాజరు పరుచాలి అంతే కానీ వారే శిక్షిస్తామంటే కుదరదు కదా చట్టం ఒప్పుకోదు కదా దీని ని మానవ హక్కుల కమిషన్ వారు సుమోటో గా తీసుకొని దీని పై విచారణ జరిపి ఇలా రోడ్డు పై వారిని శిక్షించి ప్రజలను భయభ్రాంతులకు గురించేసిన వారి పై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము అలాగే అంధ్రప్రదేశ్ రాష్ట్ర హెూమ్ మంత్రి కి మరియు ఆంధ్రప్రదేశ్ డి జి పి ని కోరుతున్నాము...

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh.
and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR.RNI NO:APTEL/2023/90641,
Cell :9110780469/ 9502116677